## సమస్యల పరిష్కారానికే ప్రజావాణి:కలెక్టర్ గరిమ అగ్రవాల్



ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : సమస్యల పరిష్కారానికే ప్రజావాణి నిర్వహిస్తున్నామని కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి.. ప్రజల నుంచి కలెక్టర్ అర్జీలు స్వీకరించి.. పరిష్కారానికి ఆదేశించారు. మొత్తం 167 అర్జీల రాగా, సంబంధిత అధికారులకు అందజేశారు. రెవెన్యూ శాఖకు 62, గృహ నిర్మాణ శాఖకు 28, డీఆర్డీఓకు – 19, జిల్లా పంచాయతీ కార్యాలయం 9, ఉపాధి కల్పన అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఎస్పీ కార్యాలయానికి 5 చొప్పున, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కు 4, జిల్లా విద్యాధికారి, జిల్లా వైద్యాధికారి, జిల్లా సంక్షేమ శాఖ, నీటి పారుదల శాఖ, సెస్ ఎండీకి 3 చొప్పున, జిల్లా పౌర సరఫరాల శాఖ, మైనింగ్ శాఖ అధికారి, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయం, లీడ్ బ్యాంక్ మేనేజర్ కు 2 చొప్పున, మత్స్య శాఖ అధికారి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి, ఈడీఎం, ఈఈ ఆర్ అండ్ బీ, మిషన్ భగీరథ, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, సబ్ రిజిస్టర్ సిరిసిల్లకు ఒకటి చొప్పున వచ్చాయి. వాటిని సంబంధిత కార్యాలయాలకు పంపించారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాబాయ్, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు తదితరులు పాల్గొన్నారు.


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం | 24 మార్చి, 2026 | పేజీలు : 08


# కట్టుదిట్టంగా ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక అమలు

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



ప్రజాపక్షం/పెద్దపల్లి : ప్రజా పాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రతి శాఖకు సంబంధించిన అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ పై అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి జిల్లా అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో స్టాఫ్ కదలికల పై జిల్లా అధికారులు పక్కా నిఘా ఉంచాలని,కార్యాలయ విధులకు సకాలంలో హాజరు కావాలని,సిబ్బంది క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లిన పక్షంలో దానికి సంబంధించిన వివరాలతో కూడిన రికార్డు మెయింటెన్ చేయాలని అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా చేపట్టిన పెండింగ్ ఫైల్స్ సత్వర పరిష్కారం ఆశించిన పురోగతి సాధించ లేదని అన్నారు. ప్రతి కార్యాలయం సంబంధించి పెండింగ్ ఫైల్స్ డిస్పోజల్, వివరాలతో కూడిన రిపోర్ట్ అందించాలని అన్నారు.ప్రతి కార్యాలయంలో పాత కంప్యూటర్, సామాగ్రి పూర్తి స్థాయిలో తొలగించాలని అన్నారు.కోర్టు కేసుల మానిటరింగ్ కోసం ఏర్పాటు చేసిన సి.సి.ఎం.ఎస్. సిస్టం ను అధికారులు వినియోగించాలని, సి.సి.ఎం.ఎస్ లో ప్రతి శాఖ తమ పరిధిలో పెండింగ్ ఉన్న కోర్టు కేసులను నమోదు చేయడంతో పాటు, సంబంధిత కేసులలో జరిగే పురోగతి వివరాలు ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని కలెక్టర్ తెలిపారు.జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో విద్యా సంస్థలను తనిఖీ చేస్తూ పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం చేయాలని అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రతి శాఖ ఫీల్డ్ లెవెల్ ఇన్స్ పెక్షన్ చేయాలని కలెక్టర్ సూచించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గా నియమితులయ్యారని, ప్రోటోకాల్ ప్రకారం ఎంపీ ఎమ్మెల్యేల కంటే ప్రభుత్వ విప్ ముందు ఉంటారని, అభివృద్ధి పనులకు సంబంధించి శిలా ఫలకాలు ఏర్పాటు చేసే సమయంలో ఒక్కసారి రెవెన్యూ అధికారులతో ప్రోటోకాల్ ఫైనల్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ మరింత మెరుగ్గా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పంచాయతి అధికారికి సూచించారు. త్రాగునీటి సరఫరా మెరుగ్గా అందించేందుకు గ్రామాల్లో ఉన్న నీటి సరఫరా పథకాలు మరమ్మత్తు ప్రాధాన్యత ప్రకారం చేపట్టాలని అన్నారు. గ్రామాలలో చేపడుతున్న త్రాగునీటి సరఫరా పనులకు సంబంధించి ప్రచారం సరిగ్గా ఉండాలని, ఓ.హెచ్.ఎస్.ఆర్ నిర్మాణం చేపడితే స్థానిక ఎమ్మెల్యే లేదా ప్రజా ప్రతినిధులు ఆహ్వానించి శంకుస్థాపన చేయాలని అన్నారు.263 గ్రామ పంచాయతీలకు శాస్త్ర వేత్తలతో కూడిన 10 బృందాలు పర్యటించి పంట మార్పిడి విధానం, ఆధునిక సాగు పద్ధతులు, యూరియా వాడకం తగ్గింపు వంటి పలు అంశాల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.ఆర్.బి.ఎస్.కే బృందాల ద్వారా మార్చి నెలాఖరు నాటికి గురుకుల విద్యార్థులు వైద్య పరీక్షలు పూర్తి చేయాలని అన్నారు. గ్రామాలలో ప్రత్యేక వైద్య నిపుణులతో క్యాంప్ ఏర్పాటు చేసే సమయంలో ముందస్తుగానే ప్రచారం నిర్వహించే ప్రజలు ఆ క్యాంపు వినియోగించుకునేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా వైద్యశాఖ పరిధిలో ఏప్రిల్ 6 నుంచి 11 వరకు చేపట్టే కార్యక్రమాల్లో భాగంగా రామగుండం క్రిటికల్ కేర్ సెంటర్, నంది మేడారం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎస్సారెస్పీ పరిధిలో రైతులకు ఆఖరి తడి నీరు చివరి ఆయకట్టు వరకు అందేలా చూడాలని అన్నారు.విద్యాశాఖ పరిధిలో సమ్మర్ క్యాంపులు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఏప్రిల్ 2న గ్రామ స్థాయిలో నిర్వహించే 99 రోజుల కార్యక్రమానికి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని అన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు, వివిధ పథకాల లబ్ధి వివరాలు గ్రామ సభ్యులలో చర్చ జరగాలని అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేస్తూ స్థానిక ఎమ్మెల్యే సమన్వయంతో పెద్ద ఎత్తున గృహ ప్రవేశాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. నగర ప్రాంతంలో నూతనంగా మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ముగ్గు పోసే పనులు కూడా ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



వివరాలు మెయిన్‌లో...

## 4.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రణాళిక



## బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

ప్రజాపక్షం/కరీంనగర్:అపర భద్రాద్రి గా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను సోమవారం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాములోరి కళ్యాణానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. భక్తుల సౌకర్యార్థం తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు, విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి వాహన రాకపోకలకు సక్రమంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు లక్ష్మి కిరణ్,అశ్విని తానాజీ వాకడే, ఆర్డీవో రమేష్, ఏసిపి మాధవి, తహసిల్దార్ భాస్కర్, ఎంపీడీవో రాజేశ్వరరావు, ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు, ఆలయ కమిటీ సభ్యులు శ్రీ లక్ష్మీనారాయణ, ఎస్ఐ క్రాంతికుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

ప్రజాపక్షం/రాయికల్:తాట్లవాయి గ్రామంలో ప్రాథమిక పశువైద్య కేంద్రం భూపతిపూర్ వారి ఆధ్వర్యంలో సోమవారం పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల మల్లేశం, ఉప సర్పంచ్ మరుపాక నారాయణ, వార్డు సభ్యులు రాజోళ్ల లహరి మహిపాల్,పాలేపు సురేష్, కొండవేణి హేమశ్రీ, గంగాధర్, గాండ్ల లతిక,అంజిత్,ముక్కు పెద్దులు,పశు వైద్య సిబ్బంది శ్రీ మహమ్మద్ ఆజం ఖాన్, ఎల్ ఎస్ గంగా చారి, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్,ఖాలిక్ సంతోష్,బుచ్చన్న స్థానిక రైతులు గణపతి,జీవన్,గంగారెడ్డి,రాజారెడ్డి,రవి , తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి & పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు

ప్రజాపక్షం/మెట్‌పల్లి:మెట్‌పల్లి రూరల్ ఆర్ ఎంపి & పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికల్లో నూతన అధ్యక్షుడిగా బండి శంకర్ మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ప్రధాన కార్యదర్శిగా సామర్ల గంగాధర్ , కోశాధికారిగా కోల్ రాజా గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు .నూతనంగా ఎన్నికైన వారిని అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించి అభినందించారు. జి ల్లా అధ్యక్షులు కుసుమ శంకర్, జిల్లా ప్ర ధాన కార్యదర్శి కంది చంద్రశేఖర్ రావు , జిల్లా గౌరవ అధ్యక్షులు గాజంగి రాజమల్లయ్య , జిల్లా అధికార ప్రతినిధి బత్తుల అశోక్, జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ సంద శ్రీపతి , జోనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బ్యాగరి నరసింహులు.ఆర్ఎంపి & పి.ఎం.పి అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## బడ్జెట్లో విద్యారంగానికి తక్కువ నిధులు

ఎబివిపి నిరసన

ప్రజాపక్షం/మెట్‌పల్లి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2026–27 రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయించడాన్ని నిరసిస్తూ ఎబివిపిమెట్‌పల్లి శాఖ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ శాస్త్రి విగ్రహం వద్ద ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగాజిల్లా కన్వీనర్ మాడవేణి సునీల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మంగళపల్లి మారుతి మాట్లాడుతూ విద్యారంగానికి కేవలం 7. 9% నిధులు కేటాయించడం సిగ్గుచేటని విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. క లికోట ప్రణీత్, ఆర్ సాయి కుమార్, అ జయ్, రామ్ చరణ్. ఎబివిపినాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ ట్రాక్టర్ల పట్టివేత

ప్రజాపక్షం /మల్లాపూర్ : మండలంలోని సాతారం గ్రామ శివారులో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను రెవెన్యూ అధికారులు సోమవారం పట్టుకున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్నారనే సమాచారంతో జిపిఓ రెండు ట్రాక్టర్లు పట్టుకుని తహసిల్దార్ కార్యాలయానికి తరలించారు.

# బకాయిదారుల భూములకు బహిరంగ వేలం

ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం: జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం యామాపూర్ ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో వాయిదాలు దాటిన బకాయిదారుల భూములను జిల్లా సహకార శాఖ బ్యాంకు సేల్స్ ఆఫీసర్ కె. రామకృష్ణ పర్యవేక్షణలో సోమవారం యామాపూర్, వేములకుర్తి గ్రామాల్లో బహిరంగ వేలం నిర్వహించారు.దీంతో బకాయిదారులు తమ అప్పులు చెల్లించారు. సహకార సంఘం పర్సన్ ఇంచార్జ్ ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ అప్పుదారులు తమ రుణాలను సకాలంలో చెల్లించి సంఘ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు కనుక నగేష్, తరి రామా



సుజం, సూపర్వైజర్ మారుతి, విండో కార్యదర్శి నేమూరి మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు

ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన రైతు నాయకుడు ఏలేటి జలంధర్ రెడ్డి

ప్రజాపక్షం/రాయికల్: జగిత్యాల జిల్లాలోని అతిపెద్ద మండలాల్లో ఒకటైన రాయికల్‌లో తక్షణమే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ మండల రైతు నాయకులు ఏలేటి జలంధర్ రెడ్డి సోమవారం ప్రజావాణి లో అధికారులను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జలంధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పిలుపు మేరకు వరికి ప్రత్యామ్నాయంగా ఈ ఏడాది రైతులు రాయికల్ మండలంలోని 32 గ్రామ పంచాయతీల పరిధిలో సుమారు 4,000 నుండి 5,000 ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేపట్టారని అన్నారు.పంట కోతకు వస్తున్న తరుణంలో స్థానికంగా ప్రభుత్వ కొనుగోలు



కేంద్రాలు లేకపోవడంపై రైతులు అందరు కూడ ఆందోళన వ్యక్తం చేస్తున్నారని కేంద్రాలు లేని పక్షంలో తక్కువ ధరకే దళారులకు అమ్ముకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.మండలంలో పంట దిగుబడి ఆశాజనకంగా ఉందని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించాలని వారు కోరారు.ఇట్టి కార్యక్రమం లో రైతులు నాయకులు,పాల్గొన్నారు.

# కూరగాయల విక్రేతకు లయన్స్ క్లబ్ గొల్లపల్లి చేయూత

ప్రజాపక్షం/గొల్లపల్లి : ఎండలు ముదురుతున్న నేపథ్యంలో సామాజిక సేవలో భాగంగా గొల్లపల్లి లయన్స్ క్లబ్ మరోమారు తన ఉదారతను చాటుకుంది. గొల్లపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో కూరగాయలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న కందుకూరి లచ్చవ్వ అనే వృద్ధురాలికి లయన్స్ క్లబ్ ఆఫ్ గొల్లపల్లి ఆధ్వర్యంలో సోమవారం లయన్స్ క్లబ్ సభ్యులు గొడుగును అందజేశారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ ఎండలో కూర్చుని కూరగాయలు అమ్ముతున్న లచ్చవ్వ పడుతున్న ఇబ్బందిని గమనించి ఆమెకు కొంత ఉపశమనం కలిగించేందుకు ఈ చిన్న సాయం చేసినట్లు తెలిపారు. నిరుపేదలకు కష్టాల్లో ఉన్నవారికి అండగా ఉండటమే లయన్స్ క్లబ్ ప్రధాన ఉద్దేశమని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్కు కరుణాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సాయిని నరహరి, సభ్యులు తాండూరు సత్యనారాయణ, చాడ వెంకటరమణ, సట్టా సురేష్, బొల్లం రమేష్,బాల భక్తుల కిషన్,తదితరులు పాల్గొన్నారు.



# అంగన్‌వాడీ టీచర్లకు వేతనాలు పెంచాలి

కలెక్టరేట్ ఎదుట అంగన్ వాడి టీచర్లు, హెల్పర్ల ధర్నా

ప్రజాపక్షం/జగిత్యాల :అంగన్ వాడి టీచర్లు, హెల్పర్లకు కనీస వేతనం రూ. 18 వేలకు పెంచాలని సీఐటీయూ జగిత్యాల జిల్లా కార్యదర్శి కోమటి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. అంగన్ వాడి టీచర్లు, హెల్పర్లకు కనీస వేతనాలు పెంపుతో పాటు ఐసిడిఎస్‌కు సరిపడా నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ జగిత్యాల కలెక్టరేట్ ఎదుట రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అంగన్ వాడి కార్యకర్తలు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటీయూ జిల్లా కార్యదర్శి చంద్ర శేఖర్, అంగన్ వాడి యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రజితలు మాట్లాడుతూ 2026 ఎడ్యుకేషన్ పాలసీని సవరించి, ప్రీ ప్రైమరీ విద్యను అంగన్ వాడి కేంద్రాల్లోనే నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీచర్స్, హెల్పర్స్‌కు మే నెల మొత్తం సెలవులు ఏలాంటి ఆటంకాలు లేకుండా అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో 70 వేల మంది అంగన్ వాడి టీచర్స్, హెల్పర్స్ గత 50 ఏళ్లుగా పేద ప్రజలకు సేవలు అందిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మెనిఫెస్టోలో తెలిపిన విధంగా అంగన్ వాడీల వేతనాన్ని రూ. 18 వేలకు పెంచడంతో పాటు ఫీఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరారు. అంగన్ వాడి సిబ్బందికి రావలిసిన ఏరియర్స్ సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉండడం వల్ల ఉద్యోగులు ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఐసిడిఎస్‌ను నిర్వీర్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చిన ఎస్‌ఈపి 2020 చట్టాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాల్లో తీర్మాణం చేయాలన్నారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్ ఏవోకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు ఇందూరి సులోచన, అంగన్ వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి స్వప్న, నాయకురాళ్లు జ్యోతి. స్వప్న, జయప్రద, సురేఖ, శోభ తదితరులు ఉన్నారు




## ప్రజలకు పోలీస్ శాఖను చేరువ చేయడమే లక్ష్యం

జగిత్యాల జిల్లా ఎస్పి అశోక్ కుమార్

ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడమే లక్ష్యమని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం ఎస్పీ ఆధ్వర్యంలో గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి 12 మంది హాజరై తమ ఫిర్యాదులను ఎస్పీకి అందజేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఫిర్యాదును సకాలంలో పరిష్కరిస్తామన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదు దారునితో పోలీస్ సిబ్బంది, అధికారులు మర్యాదతో మాట్లాడి వినతులు స్వీకరించి సమస్యను పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి

ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ : సాంకేతికతను సరైన మార్గంలో వినియోగించుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని అభ్యాస పాఠశాలకు చెందిన విద్యార్థులు ఇటీవల ఒలంపియాడ్‌లో జాతీయ, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటి మెడల్స్‌ను సాధించారు. ఈ సందర్భంగా పాఠశాలలో సోమవారం అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. చైర్ పర్సన్ హాజరై విద్యార్థులను అభినందించి మెడల్స్‌ను అందజేసి మాట్లాడారు. విద్యార్థుల పట్టుదల, ఉపాధ్యాయుల మార్గదర్శనంతో జాతీయ స్థాయిలో జగిత్యాల అభ్యాస విద్యార్థులు మెడల్స్ సాధించడం జిల్లాకే గర్వకారణమన్నారు. భవిష్యత్‌లో మరిన్ని మెడల్స్ సాధించి పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోరుకంటి రాము, అభ్యాస పాఠశాల యాజమాన్యంఉన్నారు.

## పన్నులు చెల్లించని వారిపై కఠిన చర్యలు

ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ : జగిత్యాల మున్సిపల్ పరిధిలోని ఇంటి, వివిధ షాపుల యజమానులు సకాలంలో పన్నులు చెల్లించాలని, సకాలంలో చెల్లించని వారిపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ హెచ్చరించారు. జిల్లా కేంద్రంలో పన్ను వసూల కార్యక్రమాన్ని చైర్ పర్సన్ సోమవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. అంగడి బజార్ కాంప్లెక్స్‌లో సకాలంలో పన్నులు చెల్లించని రెండు షాపులను సిబ్బంది సీజ్‌చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఉన్న స్ట్రీట్ లైట్ స్టోర్ రూంను చైర్ పర్సన్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసి మాట్లాడారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో వీధి దీపాలు నిత్యం వెలిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీ భక్త ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవ ఆహ్వాన కరపత్రాలను చైర్ పర్సన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో కమిషనర్ స్పందన, కౌన్సిలర్లుగంగాధర్, జయ గంగమల్లు, ధర్మరాజు, సజాత రాము, నవీన్ తదితరులు ఉన్నారు.

## అసెంబ్లీ ముట్టడికి యత్నం

బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్




ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం : తెలంగాణ అసెంబ్లీ ముట్టడికి రాష్ట్ర బిజెపి శాఖ పిలుపునిచ్చిన నేపథ్యంలో జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల బిజెపి నాయకులు సోమవారం అసెంబ్లీ ముట్టడికి వెళ్లే ప్రయత్నంలో పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని బిజెపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీల అమల్లో పూర్తిగా విఫలమైందని మండల అధ్యక్షుడు బాయిలింగారెడ్డి విమర్శించారు. రైతు రుణమాఫీ, రైతుబంధు అమలు చేయకుండా, మక్కా పంట కొనుగోలు ప్రారంభించకపోవడం దురదృష్టకరమన్నారు. హామీలు నిలబెట్టుకోలేకపోయిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు క్షమాపణ చెప్పి తప్పుకోవాలని డిమాండ్ చేశారు.అక్రమ అరెస్టులతో ప్రజల స్వరం అణచలేరని బిజెపి నేతలు నిలదీశారు. అరెస్ట్ అయిన వారిలో బిజెపి నాయకులు సంజీవరెడ్డి, పంతంగి వెంకటేష్, తీగల శ్రీధర్ రెడ్డి, చిట్యాల నరేందర్,తదితరులున్నారు.

# ఆస్తి పన్ను చెల్లించని ఇల్లు సీజ్

**ప్రజాపక్షం/కరీంనగర్:**కరీంనగర్ నగరపాలక సంస్థ 51 వ డివిజన్ పరిది కోర్టు సమీపంలోని 31777, 313777/1, 313778, 31778/1 హౌజ్ నెంబర్ గల కోచింగ్ సెంటర్ సోమవారం డిప్యూటీ కమీషనర్ ఖాధర్ మొహియుద్దీన్ తనిఖీ చేశారు. నగరపాలక సంస్థ ఆస్తి పన్ను బకాయి చెల్లించకపోవడంతో సంబంధిత కోచింగ్ సెంటర్ కు తాళం వేసి సీజ్ చేశారు. ఈ సంధర్భంగా డిప్యూటీ కమీషనర్ మాట్లాడుతూ, ఆస్తి పన్నుల బకాయి దారులు సకాలంలో పన్నులు చెల్లించి నగరపాలక సంస్థ అభివృద్ధి కి సహాకరించాలని అన్నారు. పన్ను చెల్లించని యెడల వ్యాపార షాపులను సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు.

# ఐఎంఎ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం

**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:**ప్రపంచ రక్తహీనత దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐఎంఏ కరీంనగర్ ఆద్వర్యంలో మహిళ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన రక్తహీనత నిర్ధారణ , అవగాహన శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో సుమారు 300 మంది విధ్యార్థినులు పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. వీరిలో దాదాపు 150 మందికి రక్తహీనత ఉన్నట్లు గుర్తించి తగిన చికిత్స అందించారు. అదనంగా ఐరన్ మాత్రలు, ఐరన్ సిరప్‌లు , ఐరన్ పుష్కలంగా ఉండే చిక్కీ పోషకాహారాన్ని అందించారు. ఈ సంధర్భంగా ఐఎంఏ కరీంనగర్ అధ్యక్షురాలు డా.ఎ.శైలజ మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం ఎంతో మఖ్యమని, ఆరోగ్యంగా ఉన్న మహిళ కుటుంబం, సమాజానికి బలమైన పునాది అవుతుందని పేర్కొన్నారు. కార్యదర్శి డా.ఎన్.మహేష్‌బాబు, కోశాధికారి డా.వి.నీలిమ, వైద్యురాలు డా.శ్రీలక్ష్మి రెడ్డి, పల్మనాలజిస్ట్ డా.నరేందర్ పటేల్, గైనకాలజిస్ట్ డా.జ్యోతి తదితరులు రక్తహీనత చికిత్స, నివారణ చర్యలను వివరించారు.

# రక్తదాన శిబిరం



**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:**భగత్‌సింగ్ వర్ధంతి సంధర్భంగా స్థానిక ముకుందలాల్ మిశ్రా భవన్‌లో సిఐటియు ఆద్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. భగత్‌సింగ్ దేశం కోసం ప్రాణం అర్పిస్తే తాము సామ్రాజ్యవాదానికి బలైన వారికి రక్తాన్ని అందిస్తున్నామని, భగత్‌సింగ్ ఆశయాల సాధన కోసం రక్తదాన శిబిరంతో పాటు ఆయన ఆశయ సాధన కోసం కృషి చేస్తామని సిఐటియు నేతలు స్పష్టం చేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ముకుందరెడ్డి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎడ్ల రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు యు.శ్రీనివాస్, టిజియుఇఇయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , జిల్లా ఉపాధ్యక్షుడు నలువాల స్వామి, జిల్లా సహాయ కార్యదర్శి మడిపెల్లి మహేందర్, కోశాధికారి రాజేశం, హరిత, బయో ప్రొడక్ట్స్ కంపెనీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు రాగుల తిరుపతి, నాయకులు ,శాతవాహన యూనివర్సిటీ యూనియన్ అధ్యక్షుడు ముల్కాల దేవేందర్, నాయకుడు సాయికుమార్, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు అశోక్, ఆటో డ్రైవర్ యూనియన్ నాయకులు అశోక్ తదితరులున్నారు.

# వారం రోజుల్లో మక్కల కొనుగోలు కేంద్రానికి ఎమ్మెల్యే హామీ



**ప్రజాపక్షం/చొప్పదండి:**ఆరుగాలం చెమటోడ్చి కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి రైతులు ఎలాంటి అవస్థలు పడకుండా వరిధాన్యాన్ని దర్జాగా గిట్టుబాటు ధరకు అమ్ముకుని రైతులు లాభాలు గడించి రైతే రాజుగా జీవించాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మొక్కజొన్న పంట కోతకు వచ్చే సమయం వచ్చినందున రైతులు తమ పంటను తొందరపడి తక్కువ ధరలకు అమ్ముకోకుండా ప్రభుత్వం అందించే గిట్టుబాటు ధరకు అమ్ముకుని ఎక్కువ లాభాలు గడించాలనే సదుద్దేశంతో చొప్పదండి వ్యవసాయ మార్కెట్ యార్డులో మక్కలు కొనుగోలు కేంద్రాన్ని వారం రోజుల్లో ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే హామీ ఇచ్చారని మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్ తెలిపారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో ఉన్న స్థలం రైతుల ధాన్యం పోసుకోవడానికి సరిపోక ఇబ్బందులు పడుతున్న తరుణంలో రైతులు మార్కెట్ చైర్మన్ మహేష్‌ను కలిసి తమ గోడు వెల్లబోసుకోగా ఆ విషయాన్ని మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకెళ్లి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డులో ఉన్న స్థలాన్ని ధాన్యం ఆరబోసుకోవడానికి కలెక్టర్, పై అధికారులతో మాట్లాడి రైతుల పక్షాన నిలబడ్డారని పేర్కొన్నారు. రైతుల పక్షపాతిగా సానుకూలంగా స్పందించి వారం రోజుల్లోపు మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తామని హామీ ఇవ్వడం హర్షనీయమన్నారు. డైరెక్టర్లు పెరుమాండ్ల రవీందర్, ఈర్ల స్వామి, చిలుక సంజీవ్, పత్తిపాక నరేష్, యాంసాని సాంబమూర్తి తదితరలున్నారు.

# నేటి యువతకు భగత్ సింగ్ ఆదర్శప్రాయుడు






**ప్రజాపక్షం/కరీంనగర్:**షహీద్ భగత్ సింగ్ నేటి యువతకు ఆదర్శప్రాయుడని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర సహాయ కారదర్శి యుగంధర్ అన్నారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 95వ వర్ధంతిని పురస్కరించుకుని ఏఐవైఎఫ్ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో బోయవాడ లోని భగత్ సింగ్ విగ్రహనికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో భగత్ సింగ్ నిర్వహించిన పాత్ర యావత్తు దేశం విస్మరించరానిదని స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని 23 ఏళ్ళ యువప్రాయంలోనే దేశం కోసం ప్రాణాలర్పించి ఎందరో యువతకు స్ఫూర్తిగా నిలిచి దేశ భక్తిని రగిలించిన సమరయోధుడు, విప్లవ మూర్తి భగత్ సింగ్ అని వారు కొనియాడారు. 1907 సెప్టెంబర్ 28న జన్మించిన భగత్ సింగ్ 23 ఏళ్ళ చిరు ప్రాయంలోనే 1931 మార్చ్ 23న తన సహచరులు రాజ్ గురు, సుఖ్ దేవ్ లతో కలిపి ఉరితీయబడ్డారని, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాడిన అత్యంత ప్రభావ శీల విప్లవకారులలో భగత్ సింగ్ అగ్రగణ్యుడని, ఈ కారణంగానే షాహీద్ గా దేశ ప్రజలు కొనియాడారని వారు గుర్తు చేశారు. మతోన్మాద రాజకీయాలను సమూలంగా ఓడించడమే భగత్ సింగ్ కు భారతరత్న ఇవ్వాలని నేటితరం అందించగలిగే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి చంచల మురళి, అవినాష్, భాస్కర్, అరవింద్, సంతోష్, రమేష్, రవికుమార్ పాల్గొన్నారు.

**భగత్‌సింగ్ స్ఫూర్తితో ఉద్యమిస్తాం**

దేశవ్యాప్త విముక్తి కోసం చిరుప్రాయంలోనే ఉరి కొయ్యలను ముద్దాడిన సాహిబ్ భగత్‌సింగ్ స్ఫూర్తితో జిల్లాలో ప్రజాసమస్యలపై ఉద్యమిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని గీతాభవన్ చౌరస్తాలో భగత్‌సింగ్ 95వ వర్ధంతి సంధర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సంధర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర పోరాటంలో అతి చిన్న వయస్సులో బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా ఈ దేశం నుంచి వెళ్లిపోవాలని ఉద్యమించిన గొప్ప విప్లవ వీర కిశోరమని కొనియాడారు. భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. వారి వర్ధంతి, జయంతిలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశ భక్తి ముసుగులో కులాలు, మతాల మధ్య విద్వేశాలు రెచ్చగొడుతుందన్నారు. నాడు దేశం కోసం అనేక మంది ప్రాణాలర్పిస్తే నేటి బిజెపి ప్రభుత్వం కార్పోరేట్లకు దేశ సంపదను అప్పగిస్తుందన్నారు. భగత్‌సింగ్ స్ఫూర్తితో దోపిడీ లేని , అసమానతలు లేని నవ సమాజం కోసం ఉద్యమిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుడికందుల సత్యం, జి.బీమా సాహెబ్, జిల్లా కమిటీ సభ్యులు డి.నరేష్ పటేల్, నాయకులు వడ్ల రాజు, తిప్పారపు సురేష్, గజ్జల శ్రీకాంత్, కవ్వంపల్లి అజయ్, గాజుల కనకరాజు, కండె రాజు, అరవింద్, ప్రకాష్, విజయ్, నవీన్, అజయ్, ఆకాష్, రాకేష్, రాకేష్, సందేశ్, నరేష్, సాయి తదితరులున్నారు.

# ఈ సన్మానంతో నా బాధ్యత మరింత పెరిగింది

## మున్సిపల్ చైర్మన్ జిందం కళ చక్రపాణి

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ఈ సన్మానంతో పట్టణాన్ని ఆదర్శవంతమైన పట్టణంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మాపై మరింత పెరిగిందని సిరిసిల్ల మున్సిపల్ చైర్మన్ కల చక్రపాణి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సాయి కృష్ణ ఫంక్షన్ హాల్ యాజమాన్యం ఆధ్వర్యంలో మున్సిపల్ పాలకవర్గ సభ్యులకు ఆత్మీయ సన్మాన సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. రాజకీయాలనేవి ఎలక్షన్ల వారికె ఉండాలని ఇప్పటి మున్సిపల్ పాలక వర్గంలో బిఆర్ఎస్ , కాంగ్రెస్, బిజెపి ఇండిపెండెంట్ అన్ని పార్టీల నుండి గెలుపొందిన సభ్యులు ఉన్నారని వీరందరూ పార్టీలకు అతీతంగా సిరిసిల్ల పట్టణాన్ని స్వచ్ఛ సిరిసిల్లగా తీర్చిదిద్ది ఆదర్శవంతమైన పురపాలక సంఘంగా మార్చడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. పారదర్శకమైన పాలన పట్టణ అభివృద్ధి ధ్యేయంగా మనం ముందుకు సాగాలని అన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ పాలకవర్గ సభ్యులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ దార్ల సందీప్, కౌన్సిలర్ సభ్యులు కల్లూరి రేణుకరాజు, ఆడెపు చంద్రకళ ప్రభాకర్, ఆకుల స్వప్న కృష్ణ, దార్నం అరుణ లక్ష్మీనారాయణ, దొంతవేని కళ్యాణి అశోక్ రావు, బోల్గాం వైష్ణవి నాగరాజు, మామిడాల మహేష్, ఎలుక వెంకటేశం, లింగంపల్లి గంగరాజు, బుర్ర మల్లికార్జున్, నెల్లుట్ల నరేష్, గెంట్యాల శ్యామల శ్రీనివాస్, బత్తుల రమేష్, ఊరకొండ లక్ష్మీ రాజు, రిక్కమల్లే రజిత సంపత్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ రాపల్లి లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరి ప్రభాకర్ వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

## కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :**అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన ఏ. శ్యామల సర్వే నెంబర్ 12/ఆ/2, 47ఆ/5 లో తన భర్తకు భూమి ఉండేదని, తన భర్త మరణించినందున ఆ భూమి తన పేరు మీద విరాసత్ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఆర్డిఓ పెద్దపల్లి, తహసిల్దార్ ఎలిగేడు కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.పెద్దపల్లి మండలం పెద్ద కలువల గ్రామానికి చెందిన నారసాని వెంకటేష్ గ్రామంలో తనకు మీసేవ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా సంబంధిత రెవెన్యూ అధికారులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఓదెల మండలం గూడెం గ్రామానికి చెందిన తిరుపతి తమ గ్రామంలో అనర్హులకు రేషన్ కార్డులు మంజూరు చేశారని,ప్రభుత్వ ఉద్యోగులు 8 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నవారికి రేషన్ కార్డు రద్దు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ విచారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తిప్పాపూర్ గోశాలలో గోవుల సంరక్షణపై ఈవో సమీక్ష

**ప్రజాపక్షం/వేములవాడ :** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం పరిధిలో ఉన్న తిప్పాపూర్ గోశాలను ఆలయ ఈవో ఎల్. రమాదేవి సోమవారం పరిశీలించారు. వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని గోశాలలో గోవులకు కల్పిస్తున్న సౌకర్యాలను సమీక్షించారు. గోవులకు ఎండ వేడి తాకకుండా ఉండేందుకు షెడ్డు చుట్టూ గ్రీన్ నెట్ ఏర్పాటు చేయడం, కూలర్లు, ఫ్యాన్లు ఏర్పాటు చేయడం, చలువ పందిళ్లు ఏర్పాటు చేయడం వంటి చర్యలను పరిశీలించారు. అలాగే గోవులకు తాగునీరు, కార్న్ సైలేజ్,(పశువులకు ఇచ్చే ప్రత్యేక ఆహారం) సరైన విధంగా అందుతున్నాయా అనే విషయాన్ని పరిశీలించారు. గోవులకు అందిస్తున్న ఆహారాన్ని స్వయంగా పరిశీలించి, వాటికి పెట్టి గోవులు తింటున్నాయా లేదా అని కూడా ఈవో రమాదేవి చూశారు. గోవుల ఆరోగ్య పరిస్థితిపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గోవులకు ఎలాంటి లోటు రాకుండా పూర్తి స్థాయిలో సంరక్షణ కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు మొదలైన బ్రిడ్జి మరమ్మతు పనులు...

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:**మండలంలోని పదిర హరిదాస్ నగర్ గ్రామాల మధ్య ఉన్న బ్రిడ్జి గత కొన్ని నెలలుగా డ్యామేజ్ అయి వాహనదారులకు ఇబ్బందిగా మారింది. కాగ స్పందించిన అధికారులు సోమవారం బ్రిడ్జి మరమ్మత్తు పనులు చేపట్టారు. ప్రధాన రహదారి గుండా వెళ్లే వాహనాలను వెంకటపూర్ నుండి రామలక్ష్మణపల్లే మీదుగా పదిర గ్రామంవైపు మల్లించి నిర్మాణ పనులు చేస్తున్నారు. సిరిసిల్ల కామారెడ్డి వైపు వెళ్లే ప్రయాణికులు ఇట్టి విషయం గమనించాలని అధికారులు సూచించారు.

# పదవ తరగతి పరీక్ష ప్రశాంతం

## విద్యాశాఖ అధికారి జి.శారద

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :**జిల్లాలో పదవ తరగతి మూడో రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో పదో తరగతి ఆంగ్ల భాష పరీక్షలు జరిగాయని, ఈ పరీక్షకు (7484) మంది హాజరు కావాల్సి ఉండగా, (7478) మంది హాజరు కాగా,(6) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, 99.9 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని ఇట్టి పరీక్షకు సంబంధించి ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని జిల్లా విద్యాశాఖాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎండోమెంట్ కమిషనర్‌ను కలిసిన దేవస్థానం ఇఒ

ప్రజాపక్షం/ధర్మపురి : దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ వి.హనుమంతరావు ను సోమ వారం ధర్మపురి శ్రీ లక్ష్మీ నృసింహస్వామి దేవ స్థానం కార్యనిర్వాహణాధికారి సంకటాల శ్రీని వాస్ మర్యాదపూర్వకంగా కలిసారు.ఇటీవల ధర్మపురి క్షేత్రంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగిన సందర్భాన్ని పుర స్కరించుకుని ఈఓ శ్రీనివాస్ కమిషనర్ ను హైదరాబాద్ లోని ఆయన ఛాంబర్లో కలిసారు. ఈ సందర్భంగా ఈఓ శ్రీనివాస్ స్వామివారి శేష వస్త్రం తో కమిషనర్ ను సన్మానించి ప్రసాదం అందించారు.

## పలు కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాపక్షం/ముత్తారం: పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామానికి చెందిన ఇల్లందుల రవీందర్ గౌడు ఇటీవల తాటి చెట్టు మీది నుంచి పడి గాయపడగా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు స్థానిక సర్పంచ్ పోతుపెద్ద కవిత కిషన్ రెడ్డి తోపాటు బిఆర్ఎస్ నాయకులతో కలిసి వారిని పరామ ర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకు న్నారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న నర్రెడ్ల రమేష్ ను పరామర్శించారు. మొగిలి శ్రీని వాస్ భార్య రజిత ఇటీవల మరణించగ వారి కుటుంబాన్ని, అనారోగ్యంతో బాధపడుతున్న నరేడ్ల సంపత్ ను పరామర్శించడం జరి గింది.ఖాజా మైనుద్దీన్ ఇటీవల మరణించగ వారి కుటుంబాన్ని పరామర్శించారు.వారి వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## లో వోల్టేజ్ సమస్య పరిష్కరించేందుకే కొత్త డిటిఆర్ ఏర్పాటు

ప్రజాపక్షం/ముత్తారం : గ్రామంలోని ఐదో వార్డులో తరచూగా లో వోల్టేజ్ విద్యుత్ సమ స్యతో అంతరాయం కలిగే వార్డులో కొత్త డి టి ఆర్ లు ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు సహకా రంతో కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు జరుగుతుం దని సర్పంచ్ ఇండ్ల కృష్ణవేణి సదానందం అన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లా డుతూ సీతంపల్లి గ్రామంలోని ఐదవ వార్డులో వోల్టేజ్ సమస్య ఉండగా సమస్యను పరిష్కరిం చేందుకుకొత్త డి టి ఆర్ ఏర్పాటు చేయడం జరి గిందని, వేసవిలో విద్యుత్ వినియోగం పెరగ దాన్ని దృష్టిలో ఉంచుకుని, లో వోల్టేజ్ సమ స్యలు రాకుండా ఉండేందుకు అవసరమైన ప్రాంతాల్లో నూతన విద్యుత్ నియంత్రికలను విద్యుత్ శాఖ అధికారుల సహాయంతో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

# స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన వీరుడు భగత్ సింగ్

బూనగర మేయర్ కొలగాని శ్రీనివాస్

ప్రజాపక్షం/కరీంనగర్:భారత దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన విప్లవ వీరులు షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుక్ దేవ్ జీలు అని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. కరీంనగర్ లో సోమవారం రోజు షహీద్ దీవాస్ 95వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మొదటగా మేయర్ క్యాంపు కార్యాలయంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుక్ దేవ్ జీ ల చిత్ర పటానికి మేయర్ కొలగాని శ్రీనివాస్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనం తరం నగరంలోని భగత్ నగర్ చౌరస్తాలో పలువురు కార్పొరేట ర్లతో కలిసి భగత్ సింగ్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి.. నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ కొల గాని శ్రీనివాస్ మాట్లాడుతూ, 23 ఏళ్ళ వయస్సులోనే దేశం కోసం ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ... ఉరి కొయ్యను ముద్దాడిన వీరులన్నారు. కార్పొరేటర్లు మాసం గణేష్, భారీ అపర్ణ, జితేందర్, నాంపల్లి రేణుక శ్రీనివాస్, జితేందర్, కొము రయ్య, పొన్నం లక్ష్మి మొండయ్య తదితరులు పాల్గొన్నారు.

**శ్రీరామ నవమికి నగరపాలక సంస్థ ఏర్పాట్లు**



సీతారాముల కళ్యాణ మహోత్సవాలకు నగరపాలక సంస్థ ద్వారా ఏర్పాట్లు చేస్తున్నట్లు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. కరీంనగర్ లోని 10 వ డివిజన్ కోతిరాంపూర్ గిద్దె పెరుమాండ్ల దేవాలయాన్ని సందర్శించారు. మరో వైపు 15 డివిజన్ చింతకుంట లో హనుమాన్ దేవాలయాన్ని సంద ర్శించి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. దేవాలయ ఆవరణలో ఎంపి నిధులతో నూతన బోర్ నిర్మాణం కు స్థానిక కార్పొరేటర్ గద్దె ప్రదీప్ తో కలిసి భూమీ పూజ చేశారు. అనంతరం నగరపాలక సంస్థ కార్యాలయ సమావేశ మందిరంలో ఇంజనీరింగ్, సాని టేషన్ విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. సమావేశంలో శ్రీరామ నవమి పర్వదినాన ప్రధాన దేవాల యాల్లో జరగబోయే సీతారాముల కళ్యాణ మహోత్సవాలకు చేయాల్సిన ఏర్పాట్లు, చేపట్టే పారిశుద్ధ్య కార్యక్రమాల పై అధి కారులతో సుదీర్ఘంగా చర్చించి, పలు సలహాలు సూచనలు చేస్తూ, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ కొల గాని శ్రీనివాస్ మాట్లాడుతూ, 27వ తేదీన నగర వ్యాప్తంగా ప్రధాన దేవాలయాల్లో జరగబోయే సీతారాముల కళ్యాణ మహోత్సవాలకు నగరపాలక సంస్థ ద్వారా ఏర్పాట్లు చేయా లని, 66 డివిజన్ లలో దేవాలయాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్య క్రమాలు చేపట్టాలని ఆదేశించారు. కళ్యాణ మహోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన వసతి సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో అసి స్టెంట్ కమీషనర్ దిలీప్ కుమార్, ఎస్ఈ రాజ్ కుమార్, ఈఈ సంజీవ్ కుమార్, ఎంహెచ్ఓ సుమన్, డీఈలు దేవేందర్, అరుణ్ కుమార్, ఓం ప్రకాష్, వెంకటేశ్వర్లు , ఏఈలు, సానిటే షన్ ఎస్సై లు, జవానులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా చేపడతాం

మంథని డివిజన్ దళిత నాయకుడు ఊట్ల శ్రీను

ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మ ండలం పోతారం గ్రామానికి చెందిన నిరుపేద రైతులు పె ద్దపల్లి జిల్లా కలెక్టర్ ని ఈ సోమవారం ప్రజావాణిలో కల వడం జరిగింది.గత 80 సంవత్సరాల నుండి అనగా మా తాత తండ్రుల నుండి పోతారం గ్రామంలో ఉన్న 59 స ర్వేనెంబర్ లో గల ప్రభుత్వ భూమి సాగు చేసుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నాం ఇప్పటివరకు మాకు పట్టాలు ఇవ్వకపోవడానికి కారణాలు తెలపాలని అలాగే ఎనిమిది సంవత్సరాల కిందట కొంతమంది అపరిచితులు 59 సరే ్వ నెంబర్లు అక్రమ పట్టాలు చేయించుకుని ప్రభుత్వాలను మోసం చేసి అలాగే బ్యాంకులను మోసం చేస్తూ ప్రభుత్వ నుండి వచ్చే సంక్షేమ ఫలాలు అన్ని తీసుకుంటున్నా రు.మరి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే అక్రమ పట్టాలు చేయించుకున్న వారి భూమి ఎక్కడున్న దో వారికే తెలియదు అలాంటి వారికి ఈ దొంగ పట్టాలు ఎవరిచ్చారో వారిపై చర్యలు తీసుకోవాలని అలాగే 80 స ంవత్సరాల నుండి ఇట్టి భూమిని సాగు చేసుకుంటున్నా వారికి వెంటనే పట్టాలు ఇవ్వాలనిమంథని డివిజన్ దళిత నాయకుడు ఊట్ల శ్రీను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమ ంలో పోతారం నిరుపేద రైతులు పోతారం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఇట్టం గట్టయ్య, చేరా లు, గోనెల సంతు,బత్తుల రాజయ్య, నూనె రాయమల్లు,నూనె లచ్చయ్య,ఉప్పు దేవలత,ఉప్పునీల, ఉప్పు రాజేశం,ఉప్పు కొమురయ్య,ఉప్పు మొగిలి,ఉప్పు వెంకులు,బత్తుల దుర్గయ్య,బత్తుల రాజేశం,చల్ల ఓదెలు, చల్ల బుచ్చి రాజ్యంచల్ల దేవమ్మతోపాటు తదితరులున్నారు.

# పెగడపల్లి రాజన్న ఆలయ నూతన పాలక మండలి ఎన్నిక

ప్రజాపక్షం /పెగడపల్లి : మండల కేంద్రం లోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన స్వయంభూ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంనూతన పాలక మండలిని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ సర్పంచ్ శ్రీమతి ఒరు గుల అరుణ,మాజీ సర్పంచ్ మెరుగు శ్రీని వాస్ మరియు గండ్ర కిషన్ రావు సమక్షంలో



భక్తులు,గ్రామ పెద్దల మధ్య ఈ ఎన్నిక ప్రశాంతంగా జరి గింది గౌరవ అధ్యక్షులుగాగండ్ర కిషన్ రావు,అధ్యక్షు లుగా ఒరుగుల శ్రీనివాస్,ఉపాధ్యక్షులుగా భూమాడి రాంరెడ్డి, శ్రీ ఉప్పు శేఖర్, ప్రధాన కార్యదర్శిగా కంద్ర ప్రవీణ్ రావు, కోశాధికారి భోగ గోపికృష్ణ, సంయుక్త కార్యదర్శిగా మాదారపు కిషన్ రావు,ప్రచార కార్యదర్శు లుగా మాసూరి పార్థసారధి,జక్కుల మల్లేశం సలహాదారు లుగాతడమడ్ల శ్రీనివాస్ రెడ్డి, పొట్లపెల్లి విద్యాసాగర్ రావు, బొమ్మెన సుధాకర్ లు నియమితులయ్యారు.వీరితో పాటు మరో 10 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నిక య్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లా డుతూ, స్వామివారిని దర్శించుకునే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని,ఆలయ అభివృద్ధికి పాలక మండలి సభ్యులందరి సహకారంతో కృషి చేస్తా మని తెలిపారు.అనంతరం నూతన సభ్యులను గ్రామ స్థులు ఘనంగా సన్మానించారు.

## అధికారులు,సిబ్బంది సమయపాలన పాటించాలి: కలెక్టర్

ప్రజాపక్షం/పెద్దపల్లి : సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పని చేసే ప్రతి ఒ క్క అధికారి, ప్రభుత్వ సిబ్బంది సమయపాలన పాటించాలని జిల్లా క లెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ప్ర భుత్వ కార్యాలయాలను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్యాలయాల్లో పనిచేసే అధికారు లు,సిబ్బంది సమయపాలన పాటించాలని, ప్రభుత్వ కార్యాలయాల ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కార్యాలయాల్లో ప్రతి ఫైల్ పకడ్బం దీగా రికార్డు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. కార్యాలయంలో నిరుపయోగంగా (పాడైన) ఉన్న పాత స్కానర్ ,ప్రింటర్ మొదలైన సామాగ్రి తొలగించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ కార్యాలయా లకు వచ్చే ప్రజలను ఎక్కువ సమయం ఎదురు చూసేలా చూడవద్దని, వారి దరఖాస్తులను మానవతా దృక్పథంతో పరిశీలించి పరిష్కరించా లని కలెక్టర్ ఆదేశించారు.ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రకాష్, జిల్లా అధికారులు,పాల్గొన్నారు.

## చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్తారని ముందస్తు అరెస్ట్

ప్రజాపక్షం/రామగిరి: రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు ఎన్ రామచంద్ర రావు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా రామగిరి మండలం లో భారతీయ జనతా పార్టీ నాయకులను కార్యక ర్తలను ముందస్తు పోలీసులు అరెస్టు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికా రంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన 6 గ్యారంటీలు ఇంకా అమలు చేయలేదని అనేకమైన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మాట మార్చిందని తెలంగాణ ప్రజలను మోసం చేసిం దని అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం ఏర్పాటు చేస్తే ముందస్తు అరెస్టు చేయడం సరైనది కాదని భారతీయ జనతా పార్టీ నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్య క్షుడు మొలుమూరి శ్రీనివాస్ ,టౌన్ అధ్యక్షుడు తీగల. శ్రీధర్, బిజెపి జనరల్ సెక్రెటరీ కమలాకర్ ,సీనియర్ నాయకులు మెరుగు శ్రీకాంత్ ,దంతుల సురేష్ అరెస్ట్ అయిన వారిలో ఉన్నారు.

# ముస్లిం డిక్లరేషన్ హామీలను ఈ బడ్జెట్‌లో విస్మరించారు

ప్రజాపక్షం/కోరుట్ల : తెలంగాణ ముస్లిం మైనార్టీలను కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం డిక్లరేషన్ హామీలను ఈ బడ్జెట్ లో విస్మరించడం సరికాదని అన్నారు. తెలం గాణ రాష్ట్ర ముస్లిం మైనార్టీలను నమ్మించి మోసం చేశారని కోరుట్ల బి.ఆర్.ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు వసి ఉర్ రెహమాన్, హఫీజ్ బాబా అన్నారు.ఈ సంద ర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ విద్యా ర్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ (ఆర్‌టిఎఫ్) కోసం 300 కోట్లు ఉంటే, ఈ బడ్జెట్‌లో దాన్ని 100 కోట్లకు తగ్గించారు. 200 కోట్లు (66%) కోత విధించి ముస్లిం విద్యార్థుల చదువులను ఆపాలని చూస్తున్నారా అని ధ్వజమెత్తారు. ముస్లిం మహిళలకు షాదీ ముబారక్ పథకం కింద 1 తులం బంగారం ఇస్తామన్న హామీకి బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. ఇది పేద ముస్లిం ఆడబిడ్డలను మోసం చేయడం కాదా? అని ప్రశ్నించారు.

అలాగే బీఆర్ఎస్ హయాంలో నియోజకవర్గానికి 4,000 కిట్లు ఇస్తే, కాంగ్రెస్ దాన్ని 1,200 కిట్లు తగ్గించింది. 70% పేద కుటుంబాలకు పండుగ కానుక దూరం చేశారని ప్రశ్నిం చారు.స్వయం ఉపాధి కింద లక్షా 20 వేల మంది యువత లోన్ల కోసం అప్లై చేసుకుంటే, ఒక్కరికైనా సబ్సిడీ ఇచ్చారా? మైనార్టీ బంధు, కుట్టు మిషన్ల పంపిణీ పథకాలను ఎందుకు అటకెక్కించారు అని అన్నారు.అలాగేగురుకులాల (టిఎమ్ఆర్ఐఎస్) ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల కార్పొ రేట్ స్థాయిలో ఉన్న మైనారిటీ స్కూళ్లకు నిధులు ఆపేసి, మెస్ బిల్లులు పెండింగ్‌లో పెట్టి విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారు అని అన్నారు. గతంలో 204 మైనార్టీ గురుకుల స్కూలు బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం ఒక స్కూలు అయిన నిర్మాణం చేశారా అని ప్రశ్నిం చారు.కనీసం ఉన్న స్కూల్లో కూడా నిధులు కేటాయిం చడం లేదని తెలిపారు.ఈ విధంగా తెలంగాణ రాష్ట్ర మంతట ముస్లిం మైనార్టీలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు.ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ పార్టీ మైనార్టీ పట్టణ అధ్యక్షులు సయ్యద్ ఫహీం, 15వ వార్డు కౌన్సిలర్ హఫీజ్ బాబా, 19వ వార్డు కౌన్సిలర్ ఎండి.మోసిన్, 32వ వార్డు కౌన్సిలర్ వసీ ఉర్ రెహమాన్, నాయకులు ఎండి.సనావోద్దీన్, అస్లాం ఖురేషి, అబిద్ ఖాన్, ఇమ్రాన్, అజ్మత్, తైసీర్, నద్దు,తదితరులు పాల్గొన్నారు.

## వారసంత ప్రారంభం

ప్రజాపక్షం/సారంగాపూర్: జగిత్యాల జిల్లా సారంగాపూర్ మం డలం పెంబట్ల గ్రామంలో శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామివారి దేవస్థానం ఆవరణలో గాంధీ విగ్రహం వద్ద సోమవారం వారసంతను సర్పంచ్ కొలపాక రాధ రాజు, ఎస్ఐ గీత ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ సోమవారం నిర్వహించే వారసంతను చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, వ్యాపారస్తులకు ఇది ఒక మంచి అవకాశం అని, రైతులు పండించే తాజా కూరగాయాలు, పండ్లు నాణ్యమైన ఇతర గృహ అవసరాల వస్తువులు, రైతులు, వ్యాపారస్థులకు తమ ఉత్పత్తు లను అమ్ముకోవడానికి అనువైన వేదిక అని అన్నారు. ఇతర ప్రాంతా లలో సంతలు నిర్వహించే వారు కూడా పెంబట్ల గ్రామానికి చెందిన సంతకు వచ్చి వ్యాపారస్థులు చేసుకునే విధంగా గ్రామ పాలక వర్గం సదుపాయం కల్పిస్తుందని అన్నారు. బట్టపెల్లి సర్పంచ్ అశ్విని రమేష్, ఉప సర్పంచ్ ప్రభాకర్, వార్డు సభ్యులు లక్ష్మణ్, చిరంజీవి, రాజేష్, మల్లయ్య, లక్ష్మి , గంగు, పంచాయతీ కార్యదర్శి తిరుపతి, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులుఆదర్శ రైతు వెంకటేష్, యువ కులు, వ్యాపారస్థులు తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు తగు చర్యలు

**ప్రజాపక్షం/మల్లాపూర్:**పాతదామరాజపల్లి గ్రామంలో దోమల నివారణకు పాగింగ్ తో శానిటేషన్ చేసి నివారణ చర్యలు చేపట్టామని గ్రామ సర్పంచ్ రౌండ్ల రాజేశ్వరి రాజారెడ్డి అన్నారు.గ్రామస్తులు దోమల బెడదతో పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని నివారణ చర్యలు చేపట్టి ఇబ్బందులను తొలగించామని, శానిటేషన్ చేసి కాలనీలను పరిశుభ్రపరచామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ,పంచాయతీ సిబ్బంది,తదితరులున్నారు.

## ధర్మపురి వాసురాలికి ఉగాది పురస్కారం

**ప్రజాపక్షం/ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణానికి చెందిన గజెల్లి సునీతకు విద్యారంగంలో చేస్తున్న సేవకుగాను ఉగాది పురస్కారం లభించింది. చేనేత ఐక్య వేదిక, తెలంగాణ రాష్ట్ర భాష సంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని కేబీఆర్ కన్వెన్షన్ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీమంత్రి ,సినీ నటుడు బాబుమోహన్,చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్ చేతుల మీదుగా సునీత ఉగాది పురస్కారం అందుకున్నారు.ఈ సందర్భంగా పురస్కారం పొందిన సునీతను ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగ లక్ష్మీ రాజేష్,మండల విద్యాధికారిసీతాలక్ష్మీ ,తదితరులు అభినందించారు.

## బడ్జెట్‌లో గిరిజనులకు తీరని అన్యాయం..

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:**కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనుల పట్ల అమానూష వైఖరి ప్రదర్శిస్తుందని ఎల్లారెడ్డిపేట బీజేపి గిరిజన నాయకులు ప్రభుత్వంపై మండి పడ్డారు .సోమవారం ఆయనను పోలీసులు అదుపులోకి తీసుకుని ముందస్తు అరెస్టు చేశారు .ఇచ్చిన హామిలను మరిచిందని,గిరిజనులను మోసం చేసిందని అన్నారు.గిరిజన హక్కులను హాక్కులను కాలరాయకుండా ప్రతిఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చా రు .ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.అవినీతిని ఎండగడతామని ప్రజల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని బడ్జెట్‌ను ప్రవేశపెట్టాలని బీజేపి గిరిజన నాయకుడు మాలోతు కిరణ్‌నాయక్ మీడియాతో తెలిపారు.

## అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్, ల 95వ వర్ధంతి సభ సోమవారం పెద్దపల్లి శాంతి నగర్లో ఎఐఎఫ్‌టియుజిల్లా నాయకులు బుద్ధుల రమేష్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఎఐఎఫ్‌టియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి. రత్నకుమార్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గుమ్మడి కొమురయ్య, ఎఐఎఫ్‌టియుజిల్లా నాయకుడు బుద్ధుల రమేష్ లు మాట్లాడుతూ భగత్ సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా ప్రపంచ దేశాలపై ఆధిపత్యం చేస్తున్న అమెరికా సామ్రాజ్యవాదాన్ని, అధర్మ యుద్ధాలను ఖండించాలన్నారు.ఇరాన్‌పై ఇజ్రాయల్‌తో కలిసి అమెరికా చేస్తున్న యుద్ధం వల్ల ఆర్థిక సంక్షోభం ఏర్పడింది. చమురు కొరత వల్ల చిన్నపరిశ్రమలు తాత్కలిక మూసివేత లో ఉన్నాయని, వేలాది అసంఘటీత కార్మికులు ఉపాధి కోల్పోతున్నారనీ, నిత్యవసరసరుకులు కొనలేనితినలేని పరిస్థితుల్లోప్రజలున్నారన్నారు.సామ్రజ్య వాద అధర్మ యుద్ధలను వైతిరేకిస్తూ ఈరోజు పల్లేపల్లెల్లో వెల్లువెత్తుతున్న ప్రజా నిరసనను ఇప్పటికైనా కేంద్రంలోని మోడీ సర్కార్ గమనించలన్నారు. అమెరికా అంక్షాలను భారతదేశపాలకులు అమోదించవద్దని, రక్త పీపాసి గా అమెరికా చేపిస్తున్న అధర్మ యుద్ధలను వైతిరేకిస్తూ భారత్ ఇరాన్ కు సంఘీభావం ప్రకాటించాలని, భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురుల స్ఫూర్తితో అమెరికా సామ్రాజ్యవాదానికి ,దేశంలో ప్రభుత్వ రంగ సంస్థల కార్పొరేటికరణకు వ్యతిరేకంగా రైతులు, కార్మికులు, కర్శకులు, విద్యార్థి, యువజన, మహిళా ప్రజా ఉద్యమాలలో పాల్గొనాలని కోరారు. ఎఐఎఫ్‌టియురాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నకుమార్, తెలంగాణ ప్రజాఫ్రంట్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమరయ్య, కే. రాజు ఎఐఎఫ్‌టియునాయకులు కోరేపు మల్లేష్, బుద్ధుల రమేష్, ప్రవీణ్, సురేష్, ఆర్‌సిఎస్‌రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెల్తురు సదానందం, పాల్గొన్నారు.

## విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు...

**ప్రజాపక్షం/వీర్నపల్లి:**ప్రపంచ అటవీ దినోత్సవాన్ని పురష్కరించుకొని మండల పరిధిలోని పాఠశాల విద్యార్థులకు అటవీశాఖ ఆధ్వర్యంలో చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు




సోమవారం జిల్లా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కల్పనాదేవి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థుల్లో అటవీ సంరక్షణపై అవగాహన పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా ఈ పోటీలు నిర్వహించామని అన్నారు. విద్యార్థులకు అడవుల వల్ల కలిగే ప్రయోజనాలు, వాటి సంరక్షణ చర్యల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వీర్నపల్లి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎస్ రంజిత్ కుమార్, గొల్లపల్లి సెక్షన్ ఆఫీసర్ సకారం, బీట్ అధికారులు కిరణ్, రజిత, సతీష్, శ్రీకాంత్‌తో పాటు మోడల్ స్కూల్, కస్తూర్బ గాంధీ బాలికల విద్యాలయ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల 95వ వర్ధంతి

### జార్జ్ రెడ్డి పి. డి. ఎస్.యూ. జిల్లా అధ్యక్షుడు రమేష్

**ప్రజాపక్షం/ముత్తారం :** జాతీయ ఉద్యమ యోధులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల అమరత్వాన్ని స్మరిస్తూ జార్జ్ రెడ్డి పి. డి. ఎస్. యూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చిత్ర పటానికి పూల మాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్బంగా జార్జ్ రెడ్డి పి. డి. ఎస్. యూ జిల్లా అధ్యక్షులు రత్నం రమేష్ మాట్లాడుతూ.. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల త్యాగాలు భారత స్వాతంత్ర్య సంగ్రామం లో చారిత్రాత్మక మైలు రాయి గా నిలిచాయి.వారి ధైర్య, సాహసాలు,దేశ భక్తి, సామజిక న్యాయం పట్ల ఉన్న కట్టుబాటు నేటి యువతకు మార్గదర్శకం. వారి పోరాట చైతన్యాన్ని స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో ఎదురవుతున్న సవాళ్ళను పోరాటాల ద్వారా ఆదిగమించడానికి యువత కృషి చేయాలి. పౌరులను సమాన అవకాశాలు కల్పించడానికి మహనీయులు ఏర్పాటు చేసిన రాజ్యాంగ లక్ష్యాలకు విరుద్ధంగా పాలకులు చేస్తున్న విధానాలను విద్యార్థి యువత ప్రతిఘటించాలి. భారత రాజ్యాంగ పరిరక్షణకు ప్రజాస్వామ్య విలువల రక్షణ కోసం యువత చైతన్యవంతంగా ముందుకు రావాలి. దేశంలో పెరుగుతున్న అసమానతలు సమస్య పోవాలని నిరుద్యోగ సమస్యలు పోవాలని విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కారం కోసం విద్యార్థులు సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఉంది. విద్యార్థి ఉద్యమాలు సమాజ మార్పుకు బలమైన సాధనమని భగత్ సింగ్ ఆలోచనలతో స్ఫూర్తి పొందుతూ శాస్త్రియ దృక్పథం సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని విద్యార్థి లోకానికి పిలుపునిస్తున్నాం. అలాగే విశ్వవిద్యాలయల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించలి. రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30% నిధులు కేటాయించి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చ లేనిపక్షంలో విద్యార్థి ఉద్యమాలు తప్పవని హేచ్చరిస్తున్నాం. నరేష్,రాకేష్ ,సందీప్ ,సంతోష్,ధర్మతేజ,చందు,స్వామి,మల్లేష్,విష్ణు,రమేష్ లు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ ఉద్యమ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్:** భగత్ సింగ్, రాజ్ గురు,సుఖ్ దేవ్ ల 95వ వర్ధంతిని పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా కేంద్రం లో వారి చిత్రపటాలకు నివాళులు అర్పించారు .ఈ సందర్బంగా జిల్లా అధ్యక్షులు ఆరెపల్లి మానస్ కుమార్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో భగత్ సింగ్ నిర్వహించిన పాత్ర యావత్తు దేశం విస్మరించరానిదని, 12ఏళ్ళ అతి చిన్న వయసులోనే స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని 23 ఏళ్ళ యువప్రాయంలోనే దేశం కోసం ప్రాణాలర్పించి ఎందరో యువతకు స్ఫూర్తిగా నిలిచి దేశ భక్తిని రగిలించిన సమరయోధుడు, విప్లవ మూర్తి భగత్ సింగ్ అని వారు కొనియాడారు.1907 సెప్టెంబర్ 28న జన్మించిన భగత్ సింగ్ 23 ఏళ్ళ చిరు ప్రాయంలోనే 1931 మార్చ్ 23న తన సహచరులు రాజ్ గురు, సుఖ్ దేవ్ లతో కలిపి ఉరితీయబడ్డారని, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాడిన అత్యంత ప్రభావ శీల విప్లవకారులలో భగత్ సింగ్ అగ్రగణ్యుడని, ఈ కారణంగానే షాహీద్ గా దేశ ప్రజలు కొనియాడారని వారు గుర్తు చేశారు. మతోన్మాద రాజకీయాలను సమూలంగా ఎదుర్కొని సెక్యూలర్ మరియు ప్రజాస్వామ్య విలువలను కాపాడటం ద్వారానే భగత్ సింగ్ కు నిజమైన నివాళి అర్పించిన వారముఅవుతామని అన్నారు కేంద్ర ప్రభుత్వం బిఎన్ఇజిఎ చట్టాన్ని తీసుకురావాలని, పాఠ్యాంశాలలో భగత్ సింగ్ జీవిత చరిత్ర ను రూపొందించాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో కల్లేపల్లి నవీన్,పొన్నాలా మణిదీపక్, తుంగ రాజకుమార్,సీపెల్లి వివేక్,పెరక వంశీ,గంగయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

**ప్రజాపక్షం /పెగడపల్లి :** ప్రజాపాలన ప్రగతి ప్రస్థానంలో భాగంగా పెగడపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం భారీ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎఎమ్‌సి చైర్మన్ బుర్ర రాములు గౌడ్ మరియు పెగడపల్లి సర్పంచ్ శ్రీమతి ఒరుగుల అరుణ శ్రీనివాస్ గారు జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ హెల్త్ క్యాంప్‌లో వివిధ విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు సేవలందించారు. శిబిరానికి వచ్చిన252 మందిరోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు.వీరిలో37 మందికి రక్త పరీక్షలు నిర్వహించగా, మెరుగైన వైద్యం కోసం42 మందినిజగిత్యాల జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేశారు. సేవలందించిన నిపుణులైన వైద్యులు జనరల్ మెడిసిన్‌డా పవన్ సోనేటి, గైనకాలజీ డా విజయ లక్ష్మి , చిల్డ్రన్ పిడియాట్రిక్స్ డా మానస, డెంటల్ డా లక్ష్మి , ఆర్థోపెడిక్ డా వేణు,ఆప్తాల్మాలజీడా భూన్యా ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా నరేష్, ఆరోగ్య కేంద్ర సిబ్బంది మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు. మారుమూల ప్రాంత ప్రజలకు నిపుణులైన వైద్యులతో ఉచితంగా పరీక్షలు నిర్వహించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## శ్రీరామనవమి కల్యాణోత్సవానికి విస్తృత ఏర్పాట్లు



**ప్రజాపక్షం/ వేములవాడ:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం లోఈ నెల 27 న శుక్రవారం జరగనున్న శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం సందర్భంగా ఆలయ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఈసారి ఆలయ పార్కింగ్ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శివార్చన వేదికపై శ్రీ సీతారాముల వారి కళ్యాణోత్సవం నిర్వహించనున్నారు. భక్తులు సౌకర్యంగా కళ్యాణోత్సవాన్ని వీక్షించేందుకు 15 సెక్టార్లుగా విభజించి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని భక్తులు స్పష్టంగా వీక్షించేందుకు ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేయనున్నారు. భక్తుల కోసం త్రాగునీరు, మజ్జిగ వంటి పానీయాలు అందుబాటులో ఉంచనున్నారు. కళ్యాణోత్సవం అనంతరం స్వామివారిని దర్శించుకునేందుకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నారు. అదేవిధంగా ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని చలువ పందిళ్లు, టెంట్లు, విద్యుత్ దీపాలు, కూలర్లు ఏర్పాటు చేయడంతో పాటు భక్తులకు స్వామివారి అన్నప్రసాదం పంపిణీ కూడా నిర్వహించనున్నారు. శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆలయ ఈవో ఎల్. రమాదేవి ఆలయ ఉద్యోగులకు సూచించారు.

# గొర్ల కాపరుల సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:** గొర్రె కాపరుల సమస్యలు పరిష్కరించాలని గొర్రె కాపరులు సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. పెద్దపల్లి కలెక్టరేట్ ఎ ట సోమవారం గొర్రె కాపరుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినూత్న నిరసన గొంగడి ధర్నా నిర్వహించారు. జిల్లాలోని వివిధ మండలాల నుండి గొర్రెల కాపరులు తమ సంప్రదాయ దస్త్రమైన గొంగడి ధరించి కలెక్టరేట్ వద్దకు చేరుకొని ఆందోళనలో పాల్గొన్నారు. ఈసందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ మార్కెట్ స్థలాల పరిరక్షణ, గొర్రెల పెంపకానికి సంబంధించిన సబ్సిడీలు, పశు వైద్య సేవల విస్తరణ వంటి అంశాలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. గొర్రె కాపరుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సలేంద్ర రాములు అధ్యక్షతన జరిగిన గొంగడి ధర్నాకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలారపు పర్వతాలు యాదవ్ మాట్లాడుతూ జిల్లాలో గొర్రె కాపరులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, మార్కెట్ యార్డుల అభివృద్ధి, పశు వైద్య సేవలు, ప్రభుత్వ పథకాల అమలులో తీవ్ర నిర్లక్ష్యం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దపల్లి జిల్లాలోని గొర్రెలు–మేకల మార్కెట్ యార్డ్ స్థలాలకు వెంటనే సరిహద్దు రాళ్లు వేయాలని, మార్కెట్ యార్డులకు నీరు, నీడ వంటి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ముత్తారం, కాల్వ శ్రీరాంపూర్, సుల్తానాబాద్, ఎలిగేడు, ధర్మారం మండలాలకు సంబంధించిన గొర్రెలు–మేకల మార్కెట్ యార్డ్ స్థలాల కేటాయింపులపై ప్రభుత్వ ఉత్తర్వుల ప్రతులను అందించాలని కోరారు. కుందనపల్లి గ్రామంలోని జిల్లా గొర్రెలు–మేకల మార్కెట్ యార్డ్ స్థలంలో ఉన్న ఆక్రమణలను వెంటనే తొలగించి ఫెన్సింగ్ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా మార్కెట్ యార్డ్ నిధుల్లో మిగిలి ఉన్న రూ.4.50 లక్షలతో నీటి వసతి, విద్యుత్ సౌకర్యం, ర్యాంపుల నిర్మాణం వంటి పనులు చేపట్టాలని, గొర్రెల కాపరులకు సంబంధించిన ఎన్ఎల్ ఎం పథకం సబ్సిడీలను వెంటనే విడుదల చేయాలని కోరారు. పెద్దపల్లి జిల్లాలో పశు వైద్య సేవలను విస్తరించేందుకు కొత్త సబ్ సెంటర్లను ఏర్పాటు చేసి, పశు వైద్యులు, సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు.పబ్బతి పట్టి అడిగిన సమస్యలు నెల రోజులలో పరిష్కరించని పక్షంలో గొర్రెలతో కలెక్టర్ ముందే ధర్నా చేస్తామని నాయకులు హెచ్చరించారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాత రాజు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల నర్సయ్య యాదవ్, నాయకులుతాత సదానందం, తమ్మినవేణి కొమరయ్య, అట్ల లక్ష్మ య్య, నూనేటి సంపత్ యాదవ్, ఆవుల లత, రాములు యాదవ్, ఎలుక కొమురయ్య యాదవ్, బత్తిని లక్ష్మ ణ్ యాదవ్, ఆసరి రాయమల్లు యాదవ్, సింగారపు రవి కుమార్ యాదవ్, సనేంద్ర కొమురయ్య యాదవ్, పర్ససమయ్య యాదవ్, అట్ల సాగర్, ఆవుల సంతు, కొమ్మ ఐలయ్య, మల్లెత్తుల కనకయ్య, గోపు చంద్రయ్య, నాగ రాజు, మంద స్వామి, పోల్రాజ్, నక్క కొమురయ్య, గొల్ల కురుమలు, గొర్రె కాపరులు పాల్గొన్నారు.

# 3 బడ్జెట్‌లు మారిన విద్యార్థులకు దక్కని భరోసా

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :**ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ 'యూత్ డిక్లరేషన్', జాబ్ క్యాలెండర్ పేరిట అనేక హామీలిచ్చి యువత, విద్యార్థులు, నిరుద్యోగుల ఓట్లు దండుకుంది, కానీ అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు పూర్తయినా ఒక్క హామీ కూడీ సక్రమంగా అమలుచేయలేదని, విద్యార్థులకు ఇచ్చిన హామీల అమలు కోసం బడ్జెట్‌లో సరైన నిధులు కేటాయించలేదని తెలియజేస్తూ వేల్పూర్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన బాల్కొండ నియోజకవర్గ బీఆర్ఎస్ విద్యార్థి నాయకులు, యువజన విభాగం నాయకులు మాట్లాడారు. విద్యార్థి యువతకు కాంగ్రెస్ తీరని ద్రోహం చేసిందని, మూడు బడ్జెట్లు మారిన విద్యార్థులకు దక్కని భరోసా అన్నారు. హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ పేరిట ఇచ్చిన ఏ ఒక్క హామీని కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం పాటించుకున్న పాపాన పోలేదు, ఎన్నికల ముందు ఇచ్చిన ఏఒక్క హామీకి ఒక్క రూపాయి కూడా మూడు సంవత్సరాల బడ్జెట్లలో కాంగ్రెస్ పార్టీ కేటాయించలేదు. కాంగ్రెస్‌ను నమ్మి ఓటు వేసిన వర్గాల్లో అత్యంత దారుణంగా మోసపోయింది విద్యార్థి, యువకులే. తొలి, మలిదశ ఉద్యమంలో ప్రాణాలర్పించిన యువతీ యువకులను ఉద్యమ అమరవీరులుగా గుర్తిస్తామన్నారు, గుర్తించలేదు, అమరుల కుటుంబాలను జూన్ 2న అన్ని శాఖల ఖాళీలతో జాబ్ క్యాలెండర్ విడుదల చేసి, సెప్టెంబర్ 17 నాటికి నియామకాలు పూర్తి చేస్తామన్నారు. జాబ్ క్యాలెండర్ 'జీరో క్యాలెండర్' అయ్యింది. టిజిపిఎస్‌సి ప్రక్షాళన చేస్తామన్నారు. కానీ టిజిపిఎస్‌సి సగం ఖాళీగా ఉంది. ప్రైవేట్ కంపెనీల్లో 75 శాతం ఉద్యోగాలకు రిజర్వేషన్ ఇస్తామని రెండు సంవత్సరాలు, మూడు బడ్జెట్లు గడిచినా అమలు లేదు. యూత్ కమిషన్ ఏర్పాటు చేస్తామన్నారు. 10 లక్షల వడ్డీ లేని రుణాలు ఇస్తామన్నారు. యువతకు ఎలాంటి చేయూత లేదు. మూడు బడ్జెట్లలో కేటాయించింది సున్నా ఫీజు రిఎంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లిస్తామన్నారు. బీసీలకు రూ.3 లక్షలలోపు ఆదాయం ఉంటే పూర్తి ఫీజు రిఎంబర్స్‌మెంట్ చేస్తామన్నారు. రూ.10 వేల కోట్లకు పైగా బకాయిలు పేరుకుపోయాయి. కాలేజీలు రెండుసార్లు బంద్ పాటించాయి. అయినా ప్రభుత్వం నుంచి బడ్జెట్‌లో ఎలాంటి స్పష్టమైన హామీ రాలేదు. 18 ఏళ్ల పైబడిన యువతకు ఎలక్ట్రిక్ స్కూటర్లు ఇస్తామన్నారు మోసం చేశారు ఈ పథకానికి ఒక్క రూపాయి కూడా బడ్జెట్‌లో కేటాయించలేదు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 10వ తరగతి రూ.10 వేలు, ఇంటర్ రూ.15 వేలు, డిగ్రీ రూ.25 వేలు, పీజీ రూ.1 లక్ష, ఎంఫిల్/పీహెచ్‌డీ రూ.5లక్షలు ఇస్తామన్నారు. (ఎస్సీ డిక్లరేషన్) దీని ఊసే లేదు. అబ్దుల్ కలాం ఫౌతలీమ్ పథకం ద్వారా మైనార్టీలకు కూడా ఇదే ఆర్థిక సహాయం ఇస్తామన్నారు. ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. విద్యార్థులకు 5లక్షల విద్యా భరోసా కార్డు అన్నారు, భరోసా లేదు, దిలాసా లేదు ఎప్పటిలాగే మూడో బడ్జెట్‌లో కూడా మూడు పైసలు కేటాయించలేదు. సమావేశంలో బాబాపూర్ శ్రీనివాస్, నలీన్, కొత్తపల్లి రఘు, బోట్ల రామకృష్ణ, కిట్టు, మూత అశోక్, రాగి రాజు, రాజేష్(లడ్డూ), విఘ్నేష్‌గౌడ్, ముస్తాఫ్, సంజయ్, గట్టు రతన్, శ్రావణ్, అజయ్, అక్షయ్ పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/జన్నారం:**వేసవి కాలంలో అగ్ని ప్రమాదాలు ఎక్కువగా సంభవించే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ సూచించారు. అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా సోమవారం జన్నారం అగ్నిమాపక కేంద్రం ఆధ్వర్యంలో పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్లు, విద్యుత్ పరికరాల వినియోగంలో తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. అగ్నిప్రమాదం సంభవించిన వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో అగ్ని భద్రతపై చైతన్యం కల్పించడమే ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. అనంతరం వైద్యులు డాక్టర్ కె. రవిశంకర్ అగ్నిప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన ప్రథమ చికిత్సపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది ఎ‌జ సతీష్, వై. వినోద్, పి. ప్రశాంత్, ఎం. కళ్యాణ్ పాల్గొన్నారు.

## దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలి..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:**ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆమె స్వయంగా స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,అయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణంగా పరిశీలించి,తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు.మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు.ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా,ప్రజలు విద్య,వైద్యం,ఇందిరమ్మ ఇండ్లు,పింఛన్లు,భూ సమస్యలను సంబంధించి దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు.ప్రజావాణి కార్యక్రమ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు.మండల ప్రత్యేక అధికారులు ప్రభుత్వ వసతి గృహాలు తనిఖీ చేస్తూ ఉండాలని తెలిపారు.వేసవికాలం దృష్ట్యా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు,కిషోర్‌కుమార్,ఆర్డీఓ రత్నకళ్యాణి,వివిధ శాఖల అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## గనుల్లో క్రమశిక్షణ కఠినతరం

**ప్రజాపక్షం/మందమర్రి:**మందమర్రి ఏరియాలోని వివిధ గనులు, విభాగాల్లో పనిచేస్తూ విధులకు దీర్ఘకాలికంగా గైర్హాజరవుతున్న ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిజిఎం పర్సనల్ అశోక్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఏరియా కార్యాలయంలో సీనియర్ పర్సనల్ అధికారులు, సంక్షేమాధికారులతో కలిసి ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 2022 నుంచి 2025 వరకు విధులకు రాని ఉద్యోగుల పరిస్థితిని సమగ్రంగా విశ్లేషించారు. పెండింగ్‌లో ఉన్న క్రమశిక్షణా కేసులను జాప్యం లేకుండా వెంటనే పరిష్కరించాలని స్పష్టం చేశారు. గైర్హాజరవుతున్న వారికి సంక్షేమాధికారుల ద్వారా కౌన్సెలింగ్ నిర్వహించి, వారు తిరిగి విధుల్లో చేరేలా ప్రోత్సహించాలని సూచించారు. క్రమశిక్షణా చర్యల వివరాలను వైడీఏఎంఎస్ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించబోమని హెచ్చరించారు. సంస్థ నియమ నిబంధనలకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో డీవైపీఎం ఆసిఫ్, సీనియర్ పర్సనల్ అధికారులు సందీప్, వంశీ, ఆఫీస్ సూపరింటెండెంట్ రాజలింగు, గనుల సంక్షేమాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముందస్తు అరెస్టులు ప్రజాస్వామ్య విరుద్ధం

### బిజెవైఎం నాయకుల ఆగ్రహం.

**ప్రజాపక్షం/లోకేశ్వరం:**బిజెవైఎం అధ్యక్షుడు మంద గణేష్ సోషల్ మీడియా కన్వీనర్ బోడికె ప్రవీణ్ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు చేపట్టిన అసెంబ్లీ ముట్టడి' కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి పోలీసులు అవలంబిస్తున్న తీరుపై లోకేశ్వరం మండల బిజెవైఎం నాయకులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.ముధోల్ నియోజకవర్గ పరిధిలోని లోకేశ్వరం మండల నాయకులు అర్ధరాత్రి నుండే పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును కాలరాయడం సిగ్గుచేటని మండిపడ్డారు.ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతారనే భయంతోనే అర్ధరాత్రి అరెస్టులు చేస్తున్నారని.ఆరోపించారు.ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజల పక్షాన పోరాటం ఆగదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో భారత మాత కి జై శ్రీరామ్ అంటూ నినాదాలతో కార్యకర్తలు హోరెత్తించారు.

## బాసర ట్రిపుల్ ఐటీలో తాజా పరిస్థితిపై మంత్రి జూపల్లి సమీక్ష..

**ప్రజాపక్షం/నిర్మల్ :**బాసర ట్రిపుల్ ఐటీ (ఆర్జీయూకేటీ)లో నెలకొన్న పరిస్థితులు,విద్యార్థుల నిరసనలు,తదనంతరం సెలవులు ప్రకటించడం,తదితర అంశాలపై ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం హైదరాబాద్‌లో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు.క్యాంపస్‌లో ప్రస్తుత స్థితిగతులను,విద్యార్థుల ఆందోళనల వెనుక ఉన్న కారణాలను బాసర ట్రిపుల్ ఐటీ వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్,ఓఎస్డీ మురళీ దర్శన్ మంత్రికి వివరించారు.క్యాంపస్‌లో విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో శాంతిభద్రతల దృష్ట్యా,ముందస్తు జాగ్రత్తగా సెలవులు ప్రకటించాల్సి వచ్చిందని వీసీ గోవర్ధన్ మంత్రికి తెలిపారు.విద్యార్థుల ప్రధాన డిమాండ్లు,సెలవుల ప్రకటనకు దారితీసిన పరిణామాలను ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ..విద్యార్థులు ఎంతో ప్రతిభావంతులని,కేవలం ఆవేశంతో ఆందోళనలు,చేస్తూ తమ ఉజ్వల భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని హితవు పలికారు.సమస్యలు ఏవైనా ఉంటే చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని,విద్యార్థుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.క్యాంపస్‌లో మౌలిక వసతులు,విద్యా ప్రమాణాల మెరుగుదల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన అధికారులకు తేల్చి చెప్పారు.త్వరలోనే క్యాంపస్‌లో సాధారణ పరిస్థితులు నెలకొనేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థులకు,వారి తల్లిదండ్రులకు భరోసా కల్పించాలని వీసీని మంత్రి ఆదేశించారు.అసెంబ్లీ సమావేశాల తర్వాత ట్రిపుల్ ఐటీని సందర్శించి,విద్యార్థులతో చర్చిస్తానని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.

## అమరవీరులకు ఘన నివాళి

**ప్రజాపక్షం/మందమర్రి:**భారత స్వాతంత్ర్య సమరయోధులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతిని సోమవారం మందమర్రి పట్టణంలోని మనోవికాస్ మానసిక వికలాంగుల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆర్మీ జవాన్ రాజేష్ పీవ్ హోల్, రాణి పీవ్ హోల్ దంపతులు పాల్గొని వీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజేష్ పీవ్ హోల్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను త్యాగం చేసిన అమరవీరుల పోరాటం భారత యువతకు మార్గదర్శకమని పేర్కొన్నారు. భగత్ సింగ్ చిన్నతనం నుంచే దేశభక్తి వాతావరణంలో పెరిగారని, జలియన్‌వాలా బాగ్ దుర్ఘటన ఆయనలో విప్లవ స్ఫూర్తిని రగిల్చిందని గుర్తుచేశారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్‌లో చేరి కీలక పాత్ర పోషించారని, లాలా లజపత్ రాయ్ మరణానికి కారణమైన పోలీసు అధికారి సాండర్స్‌ను హతమార్చడం, అసెంబ్లీలో బాంబులు విసిరి నిరసన తెలపడం వంటి ఘటనలు ఆయన ధైర్యానికి నిదర్శనమన్నారు. జైలులో రాజకీయ ఖైదీల హక్కుల కోసం 116 రోజుల పాటు నిరాహారదీక్ష చేశారని వివరించారు. కేవలం 23 ఏళ్ల వయసులోనే భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్ నవ్వుతూ ఉరికొయ్యను ముద్దాడి దేశభక్తిని చాటారని కొనియాడారు. వారి త్యాగాలను ప్రతి భారతీయుడు స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి సిసి రోడ్ల నిర్మాణం

**ప్రజాపక్షం / వాంకిడి :**గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా సిసి రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుర్నులే నారాయణ తెలిపారు. మండలంలోని బెండర, సామెల గ్రామాల్లో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లను సోమవారం సర్పంచ్‌లు నాగోసే భాగ్యశ్రీ, వాడ్గురే, ఉప సర్పంచ్‌లు నాగభూషణ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గుర్నులే నారాయణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, తాగునీరు, విద్యుత్ వంటి ప్రాథమిక సదుపాయాలు మెరుగుపడితేనే ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం నుంచి మరిన్ని నిధులు తీసుకురావడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉప్పుల కృష్ణ, కాంగ్రెస్ నాయకులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**ప్రజాపక్షం/పెంచికల్ పేట్ :**రైతులు తమ పశువులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను తప్పనిసరిగా వేయించాలని పశు వైద్యాధికారి రాకేష్ సూచించారు. సోమవారం మండలంలోని దరోగపల్లి గ్రామంలో సర్పంచ్ బొట్టుపల్లి క్రిష్ణవేణి టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పశువులకు సోకే గాలికుంటు వంటి వ్యాధుల నివారణకు టీకాలు ఎంతో అవసరమని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పశువుల ఆరోగ్యం పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని, టీకాలు వేయించడం ద్వారా ఆర్థిక నష్టాలను నివారించవచ్చని పేర్కొన్నారు. నాయకులు హరీష్, పశువైద్య సిబ్బంది శివ, శేఖర్, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## గిరిజన పాఠశాలల్లో మరమ్మతు పనులు వేగవంతం చేయాలి




**ప్రజాపక్షం/జన్నారం :**గిరిజన పాఠశాలల్లో జరుగుతున్న మరమ్మతు పనులను కాంట్రాక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి ఆదేశించారు. సోమవారం ఏసిఎంఒ మురళితో కలిసి జన్నారం మండలంలోని గిరిజన ఉన్నత పాఠశాలలు, క్వార్టర్లను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదులను పరిశీలించి, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఉపాధ్యాయులకు తగిన సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి, వంటల నాణ్యతను పరీక్షించారు. విద్యాసంస్థల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామస్వామి, భగవంత రావు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# నిర్లక్ష్యానికి తావిస్తే సస్పెన్షన్ కాదు - మరింత కఠిన చర్యలు

## అధికారులతో సమీక్షలో కలెక్టర్ స్పష్టీకరణ



**ప్రజాపక్షం/నిజామాబాద్:**విధి నిర్వహణలో ఎవరైనా కావలని నిర్లక్ష్యానికి తావిస్తే కేవలం సస్పెన్షన్‌తోనే సరిపెట్టకుండా బాధ్యులైన వారిపై మరింత కఠిన చర్యలు చేపడుతామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం అనంతరం అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఇటీవల పదవ తరగతి పరీక్షల సందర్భంగా ఎస్‌జీటీ ఉపాధ్యాయుడు వ్యవహరించిన తీరును కలెక్టర్ ప్రస్తావిస్తూ పైవిధంగా హెచ్చరికలు చేశారు. ఎంతో బాధ్యతాయుతమైన విధుల్లో కొనసాగుతూ, విద్యార్థుల భవిష్యత్తుకు నష్టం వాటిల్లేలా వ్యవహరించడం శోచనీయమన్నారు. ఈ తరహా నిర్లక్ష్యాన్ని ఎంతమాత్రం ఉపేక్షించబోమని, నిర్లక్ష్యానికి తావిచ్చే వారిపై తప్పనిసరిగా కఠినమైన చర్యలు ఉంటాయని కరాఖండీగా తేల్చి చెప్పారు. పదవ తరగతి పరీక్షల నిర్వహణలో ఎక్కడ కూడా ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పక్కాగా వ్యవహరించాలని విద్యాధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలను అదనపు కలెక్టర్‌తో పాటు సబ్‌కలెక్టర్లు, ఆర్డీఓ, తహసీల్దార్లు క్రమం తప్పకుండా తనిఖీలు చేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలోకి సిబ్బంది ఎవరు సెల్‌ఫోన్లు తీసుకెళ్లకుండా గట్టి పర్యవేక్షణ కొనసాగించాలన్నారు. ఇదిలా ఉండగా ప్రస్తుత వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. ప్రతి నివాస ప్రాంతానికి ప్రజల అవసరాలకు సరిపడా శుద్ధి జలాలు సరఫరా అయ్యేలా మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు, ఎంపిఒలు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. అవసరమైన చోట చిన్నచిన్న మరమ్మతులను వెంటనే చేపట్టాలని, పైపులైన్ లీకేజీలు వంటి వాటిని యుద్ధప్రాతిపదికన నివారించాలన్నారు. అన్ని గ్రామపంచాయతీల పరిధిలో కుళాయి కనెక్షన్లుండాల్సిందేనని కలెక్టర్ స్పష్టం చేశారు. తాగునీటి సరఫరా తీరుతెన్నులపై మండల స్పెషల్ ఆఫీసర్లు నిశిత పరిశీలన జరపాలని, ముఖ్యంగా ఎంపీడీఓలు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం తాగునీటి సరఫరాను పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన పురోగతి సాధించేలా చొరవ చూపాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్, ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ దిలీప్‌కుమార్, సబ్‌కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, డీఆర్డీఓ సాయగౌడ్, ఆర్డీఓ రాజేంద్రకుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మహిళా భవన నిర్మాణానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/ఎడపల్లి:**మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తుంది. అందులో భాగంగా నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం పోచారం గ్రామంలో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారులు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సహకారంతో, ఉపాధి హామీ పథకం కింద మంజూరైన రూ.పది లక్షల నిధులతో ఈ భవన నిర్మాణానికి గ్రామ సర్పంచ్ నీరడి జ్యోతి రవి కుమార్, ఐకెపి ఏపీఎం గంగారాం పాల్గొని భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. మహిళా సంఘాల బలోపేతానికి, వారు సమావేశాలు నిర్వహించుకోవడానికి ఈ భవనం ఎంతో దోహదపడుతుందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ నీరడి జ్యోతి మాట్లాడారు. మహిళా సంఘాల చిరకాల కోరికైన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ప్రభుత్వానికి సహకరించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. భవన నిర్మాణ పనుల్లో ఎక్కడా రాజీ పడకుండా కాంట్రాక్టర్లు పూర్తి నాణ్యతతో పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ బజాన్నోళ్ల పెద్ద గంగారాం, వార్డు సభ్యులు సుధాకర్, దండెం సాయిలు, వాయు కుమార్, తాడేం మమత, సుంకరి రజిని, బెజ్జంకి వరలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుదర్శన్, గోవింద్ రెడ్డి, విజయ్ చందర్, కట్ట లక్ష్మణ్, చిన్న లస్మయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం /తిర్యాణి :**వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు అనిల్ అన్న యువ సైన్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం సర్పంచ్ మాడవి రాజేష్ ప్రారంభించారు. తిర్యాని మండల కేంద్రంలోని కొమురం భీం చౌరస్తా వద్ద జువ్వాజీ అనిల్ గౌడ్ ఆర్థిక సహకారంతో కూల్ మినరల్ వాటర్ కేంద్రాన్ని అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ జువ్వాజీ అనిల్ గౌడ్ తన యువ సైన్యం ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. అనంతరం రామాలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం చేపట్టే పనులకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో అనిల్ అన్న యువ సైన్యం సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

# ఆక్రమిత 'నిర్మల్ ' అస్తవ్యస్తంగా పట్టణం.. చైర్మన్‌కు అగ్ని పరీక్ష

**ప్రజాపక్షం/నిర్మల్ :**చారిత్రక వారసత్వం కలిగిన నిర్మల్ జిల్లా కేంద్రం నేడు అక్రమణదారుల కబంధ హస్తాల్లో చిక్కుకుని విలవిలలాడుతోంది.పట్టణ సౌందర్యీకరణకు ప్రభుత్వం కోట్లు వెచ్చిస్తున్నామని చెప్తున్నా,క్షేత్రస్థాయిలో మాత్రం అభివృద్ధి కంటే ఆక్రమితమే ఎక్కువగా కనిపిస్తోంది.ముఖ్యంగా నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ ఈ సమస్యపై దృష్టి సారించి,పట్టణాన్ని అక్రమణల నుండి విముక్తి చేయాలని ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.



**బస్టాండ్ పరిసరాల్లో ట్రాఫిక్ నరకం..**

**రాజకీయ ఒత్తిళ్లతో అధికారుల 'మౌన ముద్ర'**

జిల్లా కేంద్రంలోని బస్టాండ్ పరిసరాలు,ప్రధాన కూడళ్లు ఇప్పుడు అక్రమణల అడ్డాగా మారాయి.కొన్ని వర్గాల వారు రోడ్డును అనుకుని ఉన్న ఖాళీ స్థలాలను అక్రమించుకుని షాపులు,టైలరింగ్ యూనిట్లు ఏర్పాటు చేయడంతో రోడ్లు కుంచించుకుపోయాయి.దీనివల్ల నిత్యం వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది.ముఖ్యంగా బస్సుల రాకపోకల సమయంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడి గంటల తరబడి సామన్య పౌరులు అల్లాడిపోతున్నారు. పాదచారులకు నడవడానికి ఫుట్‌పాత్‌లు లేకపోవడంతో ప్రాణాలకు తెగించి రోడ్డు పైనే నడవాల్సిన పరిస్థితి నెలకొంది. ఇన్ని ఇబ్బందులు ఉన్నా రాజకీయ ఒత్తిళ్ల కారణంగా అధికారులు 'మౌన ముద్ర'' వహించడం విమర్శలకు తావిస్తోంది.కళ్లముందే తప్పు జరుగుతున్నా 'పై' నుండి వచ్చే ఆదేశాల సాకుతో చర్యలు తీసుకోకుండా కాలయాపన చేయడం గమనార్హం..

**రాజకీయ అండదండలతో 'కిరాయి' దందా..**

నిర్మల్ పట్టణంలోని అక్రమణల వెనుక కొందరు స్థానిక నాయకుల హస్తం ఉన్నట్లు బహిరంగంగానే చర్చ జరుగుతోంది.ప్రభుత్వ స్థలాలను రోడ్డు మార్జిన్లను అక్రమించి షెడ్లు వేయడమే కాకుండా,వాటిని ఇతరులకు అద్దెకు ఇచ్చి నెలనెలా కిరాయిలు వసూలు చేసుకుంటున్నారని సమాచారం పట్టణంలోని ప్రధాన కూడళ్లలో వెలిసిన నాలుగు గారెల బండ్లు,కవోరి బండ్లు,కుసనన్నల్లోనే నడుస్తున్నాయి.ప్రభుత్వ స్థలాలను తమ జాగీరుగా భావిస్తూ,ఈ బండ్ల యజమానుల నుండ భారీగా వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.ఈ అక్రమ వసూళ్లలో మున్సిపల్ అధికారులకు కూడా నెలవారీ వాటాలు అందుతున్నాయనే ఆరోపణలు గతంలోనే వెల్లువెత్తాయి.అధికారులకు వాటాలు అందుతుండటం వల్లే,అక్రమణపై ఎన్ని ఫిర్యాదు వచ్చినా వారు మిన్నకుండిపోతున్నారని ప్రజలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కోటలకూ తప్పని అక్రమణల ముప్పు పట్టణ నడిబొడ్డున ఉన్న చారిత్రక కోటలు నేడు అక్రమణదారుల ధాటికి రూపురేఖలు కోల్పోతున్నాయి.చారిత్రక కట్టడాల పరిసరాల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదనే నిబంధనలు చేపట్టకూడదనే నిబంధనలు ఉన్నప్పటికి,అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తుండటంతో అక్రమణదారులు రెచ్చిపోతున్నారు.

**చైర్మన్ కి అగ్ని పరీక్ష అక్రమణల చెర వీడేనా..?**

నిర్మల్ పట్టణ భవిష్యత్తు ఇప్పుడు నూతన పట్టణ భవిష్యత్తు ఇప్పుడు నూతన మున్సిపల్ చైర్మన్ చేతుల్లో ఉంది.కేవలం పదవిని అలంకరించడమే కాకుండా.ఏళ్ల తరబడి పరుకు పోయిన ఈ అక్రమణల ముఠాపై ఉక్కుపాదం మోపాల్సిన బాధ్యత ఆయనపై ఉంది,ఓట్ల రాజకీయం కోసం అక్రమాలను ప్రోత్సహించడం వల్ల పట్టణం రోజురోజుకు కుంచించుకుపోతోందని,ఇది భావి తరాల అభివృద్ధిని అడ్డుకుంటుందని మేధావులు హెచ్చరిస్తున్నారు.నాయకుల కిరాయి దందాలు,అధికారుల వాటాల వ్యవహారంపై ఆయన ఏ విధంగా స్పందిస్తారో చూడాలి.మున్సిపాలిటీకి నామమాత్రపు పన్ను కట్టి,కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ స్థలాలను సొంత ఆస్తిగా మార్చుకుంటున్న అక్రమణదారుల వెనుక ఉన్న అసలు 'సూత్రధారులు'ఎవరో తేల్చాల్సిన సమయం అసన్నమైంది.కొత్త చైర్మన్ హయాంలోనైనా నిర్మల్ ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు తీరి,సుందరమైన నిర్మల్ సాక్షాత్కరిస్తుందని ఆశిద్దాం..

# అసంపూర్తి డ్రైనేజీ పనులు వెంటనే పూర్తి చేయాలి

## సిపిఐ మండల సహాయ కార్యదర్శి మహేష్

**ప్రజాపక్షం / వాంకిడి :**వాంకిడి మండల కేంద్రం గుండా వెళ్లే జాతీయ రహదారి పక్కన నిలిచిపోయిన అసంపూర్తి డ్రైనేజీ పనులను వెంటనే పూర్తి చేయాలని సిపిఐ మండల సహాయ కార్యదర్శి కోదురుపాక మహేష్ డిమాండ్ చేశారు. సోమవారం ఈ మేరకు జిల్లా కలెక్టరుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు వరుసల జాతీయ రహదారి పక్కన చేపట్టిన డ్రైనేజీ కాలువల పనులు మధ్యలోనే నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వర్షాకాలంలో నీరు రోడ్లపై నిలిచిపోయి పాదచారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని, నిల్వ నీటి వల్ల దోమలు పెరిగి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పూర్తికాని కాలువల వల్ల రాత్రి సమయంలో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. అధికారులు తక్షణమే స్పందించి డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైల్వేప్రాజెక్టులపై త్వరితగతిన నిర్ణయాలు తీసుకోవాలి

## కేంద్ర రైల్వేశాఖ మంత్రిని కోరిన ఎంపి అరవింద్

**ప్రజాపక్షం/నిజామాబాద్:**జిల్లా ఎంపి ధర్మపురి అరవింద్ ఉత్తర తెలంగాణకు సంబంధించిన ముఖ్యమైన రైల్వే ప్రాజెక్టులపై ఇప్పటికే పలుమార్లు కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించిన విషయం తెలిసిందే. అయినప్పటికీ కొన్ని అంశాల్లో ఇంకా నిర్ణయాలు ఆలస్యమవుతున్న నేపథ్యంలో ఆయన మరోసారి కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ దృష్టికి తీసుకెళ్లారు. నిజామాబాద్ జంక్షన్‌లో పిట్‌లైన్, కోచింగ్ డిపో ఏర్పాటు, పలు రైళ్ల పొడిగింపులు అలాగే పెండింగ్‌లోని ప్రతిపాదనలకు ఆమోదం వంటి ప్రాంతీయ అభివృద్ధికి ఎంతో కీలమన్నారు. అంతేగాకుండా నవీపేట్, ఇందల్వాయి వద్ద అదనంగా ఆర్‌ఓబీలు, డిచ్‌పల్లి, అమ్మక్కపేట వద్ద ఆర్‌ఓబీల నిర్మాణాల ప్రక్రియను వేగవంతం చేయాలని ,జాన్కంపేట్ వద్ద ఆర్‌ఓబీ విస్తర్ణ, రైళ్ల పొడిగింపు, నిజామాబాద్, మెట్‌పల్లి, కోరుట్ల, జగిత్యాల, కరీంనగర్ మీదుగా తిరుపతికి రైళ్లు, నిజామాబాద్ మీదుగా వందే భారత్ ట్రైన్లను త్వరితగతిన అమలు కావలని కోరారు. ప్రజ అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ఈ ప్రాజెక్టులపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరగా నిర్ణయాలు తీసుకోవాలని ఎంపీ అరవింద్ రైల్వే మంత్రిని కోరారు. కాగా తాను కోరినట్టుగా ఎడపల్లి వద్ద ఆర్‌ఓబీ నిర్మాణం, డిచ్‌పల్లిలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి మంజూరు, ఆర్మూర్‌ఆదిలాబాద్ రైల్వేలైన్ పనుల మంజూరు పట్ల ఆయన రైల్వే మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

# స్పర్శలేని మచ్చలుంటే వైద్య సిబ్బందికి తెలపాలి

**ప్రజాపక్షం / హాజీపూర్ :**శరీరంపై స్పర్శలేని మచ్చలు ఉంటే వెంటనే వైద్య సిబ్బందికి సమాచారం అందించాలని జిల్లా కుష్టు నివారణ కార్యక్రమ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్ సూచించారు. మంచిర్యాల పురపాలక పరిధిలోని ముల్కల్ల డివిజన్ కార్యాలయం వద్ద వ్యాధి నిర్ధారణ ఉద్యమ సర్వే కార్యక్రమాన్ని కార్పొరేటర్ బియ్యాల త్రివేణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఇంకా కుష్టు వ్యాధి కొనసాగుతోందని, దీనిని త్వరగా గుర్తిస్తే చికిత్స ద్వారా పూర్తిగా నయం చేయవచ్చని పేర్కొన్నారు. ఇంటింటి సర్వేకు వచ్చే ఆరోగ్య సిబ్బందికి ప్రజలు సహకరించాలని కోరారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రతి ఇంటికి వెళ్లి వ్యాధి లక్షణాలు ఉన్నవారిని గుర్తించి ఉచితంగా వైద్యం అందించడమే ఈ సర్వే ప్రధాన లక్ష్యమన్నారు. ఆరోగ్య కార్యకర్తలు బాధ్యతతో పనిచేసి అనుమానిత కేసులను వెంటనే జిల్లా కార్యాలయానికి నివేదించాలని ఆదేశించారు. కుష్టు వ్యాధిపై ప్రజల్లో ఉన్న అపోహలు, భయాలను తొలగించి అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డెమో వెంకటేశ్వర్లు, డిపిఎంఓ రాఘవయ్య, సిహెచ్ఒ వెంకటేశ్వర్లు, హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్, హెచ్ఇఒ రఘుపతి, డాక్టర్ సాయి ప్రసన్న, ఎఎన్ఎం పద్మ, వెంకట లక్ష్మి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ జిల్లా కార్యవర్గ సభ్యులకు ఘన సన్మానం

**ప్రజాపక్షం / రెబ్బన :**కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ నూతన కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన చెన్న సోమశేఖర్, మోడం చిరంజీవి గౌడ్‌లను సోమవారం ఘనంగా సన్మానించారు. రెబ్బన మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కేసరి కిషన్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా స్థాయిలో సముచిత స్థానం దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల కాంగ్రెస్ శ్రేణులు, వివిధ గ్రామాల నాయకులు వారిని శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో అవకాశం కల్పించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ, మాజీ అధ్యక్షులు విశ్వ ప్రసాద్, నియోజకవర్గ ఇన్ చార్జ్ శ్యామ్ నాయక్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో మండల, గ్రామ స్థాయిల్లో పార్టీని మరింత బలోపేతం చేస్తామని, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి నాయకులు సంఘం ప్రకాష్, మండల కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ ప్రతినిధులు పాల్గొన్నారు.



## ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ

**ప్రజాపక్షం/నిజామాబాద్:**ప్రజాసమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటాదివెంట పరిష్కరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 140 ఫిర్యాదులు అందాయి. జిల్లాని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్, ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ దిలీప్‌కుమార్, సబ్‌కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, డీఆర్‌డీఓ సాయగౌడ్, ఆర్డీఓ రాజేంద్రకుమార్, ఏసీపీ ప్రకాష్‌లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు శ్రీమంతాలు

**ప్రజాపక్షం/జన్నారం:**పొనకల్ అంగన్‌వాడీ నాలుగో కేంద్రంలో సోమవారం గర్భిణులకు శ్రీమంతాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో గ్రామ పంచాయతీ పరిధిలోని 11 అంగన్‌వాడీ కేంద్రాల నుంచి వచ్చిన గర్భిణులకు సంప్రదాయబద్ధంగా శ్రీమంతం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గర్భిణులు ఆరోగ్య విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రభుత్వం అంగన్‌వాడీల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లక్సెట్టిపేట శిశు అభివృద్ధి ప్రాజెక్టు అధికారి రేష్మ, మండల అభివృద్ధి అధికారి ఉమర్ షరీఫ్, పర్యవేక్షకురాలు కవిత, ఉప సర్పంచ్ అప్పల జలపతి, పాఠశాల ఉపాధ్యాయురాలు విజయ, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన మండల ప్రత్యేక అధికారి

**ప్రజాపక్షం/ కాసిపేట:**కాసిపేట మండల ప్రత్యేక అధికారిగా డి. భాగ్యవతి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో జిల్లా బిసి డెవలప్‌మెంట్ అధికారిగా విధులు నిర్వర్తించిన ఆమెను ఎంపిడిఒ సత్యనారాయణ సింగ్, తహసీల్దార్ సునీల్ కుమార్, సీనియర్ నాయకులు ఎ. లక్ష్మీనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. అనంతరం ఆమె అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి మండలంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, నెలకొన్న సమస్యల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధికి సహకరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ తిరుపతి, అటెండర్ శకుంతల, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.



## భగత్‌సింగ్ పోరాట వారసత్వాన్ని కొనసాగించాలి



**ప్రజాపక్షం/మంచిర్యాలటౌన్:** భారతమాత దాస్య విముక్తి కోసం పోరాటి ఉరికంబాన్ని ముద్దాడిన షహీద్ భగత్‌సింగ్ స్ఫూర్తితో దేశ ప్రజలు సమస్యల సాధన కోసం ఉద్యమించాలని వివిధ సంఘాల నేతలు పిలుపునిచ్చారు. షహీద్ భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవుల 95వ అమరత్వదినం సందర్భంగా సోమవారం మంచిర్యాలలో ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో వారు పాల్గొని ప్రసంగించారు. కులమత సంకుచిత ధోరణులను అధగమించిన నాటి వీరులు స్వాతంత్ర్య పోరాటంలో ఐక్యంగా పాల్గొన్నారని తెలిపారు. నేటి కాలంలో ప్రజలు మత సామరస్యతను, జాతి సమైఖ్యతను కాపాడాలని పిలుపునిచ్చారు. సామ్రాజ్యవాద్ ముర్దాబాద్ అంటూ నేటికి వందేళ్ళ కితమే షహీద్ భగత్‌సింగ్ నినదించారని తెలిపారు. ఆయా స్వంతంత్ర్య దేశాలలోకి చొరబడి దేశాధినేతలను రాక్షసంగా హతమార్చే జులుంను ప్రదర్శిస్తున్న అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడే వారికి భగత్‌సింగ్ స్ఫూర్తిగా వ్యతిరేకంగా పోరాడే వారికి భగత్‌సింగ్ స్ఫూర్తిగా నిలిచాడని వారు పేర్కొన్నారు. దేశంలోని సామాన్య ప్రజలకు ఆకలి, పీడనల నుండి విముక్తి లభించడమే నిజమైన సాతంత్ర్యమని భగత్‌సింగ్ పేర్కొన్నారని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న అసలు సమస్యలపై పోరాడే వారికి తగరని స్ఫూర్తి ప్రధాతగా షహీద్ భగత్ సింగ్ నిలిచి ఉంటాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో భగత్‌సింగ్ స్మారక సమితి కన్వీనర్ అలుగూరి కైలాసం, సామాజిక న్యాయవేదిక కన్వీనర్ రంగు రాజేశం, బిసి ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు కలకుంట్ల మల్లయ్య, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నాయకులు సంకె రవి, సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి రంజిత్‌కుమార్, బీమా ఉద్యోగుల సంఘం నాయకులు మోతే రామదాసు, ఎ.తిరుపతిరెడ్డి, క్యాతం రవి తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాల ప్రచార రథాని

### ప్రారంభించిన కలెక్టర్ అభిలాష అభినవ్..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :**గాలికుంటు వ్యాధి నివారణ టీకాలకు సంబంధించి జిల్లాలోని రైతులకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ప్రచార వాహనాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సోమవారం కలెక్టరేట్ ప్రాంగణంలో జెండా ఊపడం ద్వారా ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,రైతులందరూ తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించేలా ఈ ప్రచార రథం ద్వారా విస్తృత అవగాహన కల్పించాలని వివరించారు.జాతీయ గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా,రైతులు విధిగా తమ పశువులకు టీకాలను వేయించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు,కిషోర్ కుమార్,పశువైద్య అధికారి బాలిగ్ అహ్మద్,వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్,హార్టికల్చర్ అధికారి రమణ,డిపిఆర్‌ఓ విష్ణువర్ధన్,ఇతర అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి: ముగ్గురు అరెస్ట్

**ప్రజాపక్షం/కోటపల్లి :**మండలంలోని రాంపూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న స్థావరంపై సోమవారం పోలీసులు మెరుపు దాడి చేసి ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. ఈ దాడికి సంబంధించిన వివరాలను కోటపల్లి ఎస్ఐ రాజశేఖర్ వెల్లడించారు. రాంపూర్ శివారులో కొంత మంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారన్న పక్కా సమాచారంతో తనిఖీలు చేపట్టామని ఆయన తెలిపారు. దాడిలో ఏడుగురు వ్యక్తులు పేకాట ఆడుతుండగా వారిలో ముగ్గురిని చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నామని, మరో నలుగురు తప్పించుకుని పారిపోయారని పేర్కొన్నారు. నిందితుల నుంచి 4,050 రూపాయల నగదు, నాలుగు మొబైల్ ఫోన్లు, మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. అరెస్టయిన వారిలో జనగాం మల్లేష్, మనుమల్ల అనిల్, గోగు నాగరాజు ఉన్నారని తెలిపారు. పరారీలో ఉన్న గోగు రాజేందర్, గోగు సత్తన్న, కుంతి పోషం, మనుమల్ల వినోద్‌లపై కేసు నమోదు చేసి గాలిస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**పేకాట స్థావరంపై దాడి.. ఐదుగురు అరెస్ట్**

**ఆదిలాబాద్ రూరల్:** ఆదిలాబాద్ రూరల్ మండలంలోని చందా(టి) గ్రామ శివారులో రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై పోలీసులు మెరుపు దాడి చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సోమవారం ఈ దాడులు నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న గిరికి మహేందర్, సోమ ప్రశాంత్, ఆరె ముత్తన్న, ఆరె ఆకాష్, మ్యక సాయి కుమార్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ. 40,860 నగదుతో పాటు 5 మొబైల్ ఫోన్లు, 3 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సై విష్ణువర్ధన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. జూదం, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.

## అర్హులైన దివ్యాంగులకు అంత్యోదయ కార్డులు మంజూరు చేయాలి




**ప్రజాపక్షం/ తలమడుగు:**తలమడుగు మండల కేంద్రంలో అర్హులైన దివ్యాంగులకు అంత్యోదయ రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరుతూ తలమడుగు మండల దివ్యాంగుల సంఘం నాయకులు సోమవారం స్థానిక ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల్లోనూ, ప్రతి ప్రభుత్వ శాఖలోనూ దివ్యాంగులకు కేటాయించిన 5శాతం కోటాను కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలని, తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలతో పాటు స్థానిక పాఠశాలల్లో దివ్యాంగుల సౌకర్యార్థం ర్యాంపులనున ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ఉపాధి హామీ పథకం పనులను గ్రామ శివార్లలోనే కల్పించాలని విన్నవించారు. వినతిపత్రం స్వీకరించిన ఎంపీడీవో సానుకూలంగా స్పందిస్తూ, అర్హులైన దివ్యాంగులకు వీలైనంత త్వరగా అంత్యోదయ కార్డులు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తలమడుగు మండల దివ్యాంగుల సంఘం అధ్యక్షులు ప్రసాద్, కొయ్యల రాకేష్, రవికాంత్, సత్యనారాయణ, షేక్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్

**ప్రజాపక్షం/భీమ్‌గల్ రూరల్:**మండలంలోని బీజేపీ నాయకులను ముందస్తు అరెస్ట్ చేశారు. రాష్ట్రంలో ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ప్రజలకు అన్యాయం జరుగుతుందని,ఇచ్చిన హామీలు అమలు చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి ఆదేశాల మేరకు సోమవారం నిజామాబాద్ కలెక్టరేట్ ఎదుట నిరసనగా పిలుపునిచ్చారు. దీంతో భీమ్‌గల్ మండల అధ్యక్షులు ఆరే రవీందర్ పట్టణ అధ్యక్షలు కనికరం మధులను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్టలతో తమ వైఫల్యాలను కప్పి పుచ్చుకోవాలని చూస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ అరెస్టలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వం చేయాల్సింది అరెస్టలు కాదని, ఇచ్చిన హామీల పరిష్కారంపై దృష్టి సారించాలని సూచించారు.

## గాంధారి మైసమ్మ ఆలయ అభివృద్ధికి చర్యలు

**ప్రజాపక్షం/మందమర్రి:**మందమర్రి మండలంలోని బొక్కలగుట్ట వద్ద గల శ్రీశ్రీశ్రీ గాంధారి మైసమ్మతల్లి దేవాలయాన్ని దేవాదాయ శాఖ ఆధ్వర్యంలోకి తీసుకునేందుకు చర్యలు వేగవంతం చేస్తామని ఆ శాఖ ఇన్స్పెక్టర్ రవికిషన్, ఇఒ రవి తెలిపారు. సోమవారం వారు ఆలయాన్ని సందర్శించి అభివృద్ధి అవకాశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయాన్ని ప్రభుత్వ పరిధిలోకి తీసుకురావాలని ఇప్పటికే మూడుసార్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి సమాచారం సేకరించినట్లు పేర్కొన్నారు. త్వరలోనే స్థానిక మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని కలిసి ఉన్నతాధికారులతో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ ఆలయాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఆలయ పూజా సామగ్రి విక్రయాల కోసం బహిరంగ వేలం నిర్వహిస్తామని, రహస్య టెండర్లు చెల్లవని స్పష్టం చేశారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ, పులిమడుగు పంచాయతీ పాలకవర్గాల సమన్వయంతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ ఇన్స్పెక్టర్ రవికిషన్, ఈఓ రవి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలి



**ప్రజాపక్షం / కాగజ్ నగర్:**ఆరు నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలను తక్షణమే చెల్లించాలని నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల సంఘం నాయకుడు డాక్టర్ రవి డిమాండ్ చేశారు. నేషనల్ హెల్త్ మిషన్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటీయూసీ పిలుపు మేరకు సోమవారం కాగజ్ నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట ఉద్యోగులు నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పబ్లిక్ హెల్త్ మేనేజర్ సదాలక్ష్మి మాట్లాడుతూ సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కోరారు. ప్రతి నెల 5వ తేదీలోపు వేతనాలు ఇవ్వాలని, పెండింగ్ బకాయిలను ఈ నెల 28లోపు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ఈ నెల 29న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నాకు తరలివెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్ రత్నమాల, ఫార్మసీ ఆఫీసర్ దివ్య, డాటా ఎంట్రీ ఆపరేటర్ మనీషా, ల్యాబ్ టెక్నీషియన్ ప్రియాంక, గోపికృష్ణ, రాధమ్మ పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు..

**ప్రజాపక్షం/బైంసా:**వేసవిలో ప్రజలు తాగు నీటికి ఇబ్బందులు కలుగ కుండా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చలి వేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ సిరం సుష్మరెడ్డి తెలియజేశారు.సోమవారం దేగాం గ్రామంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆమె మాట్లాడారు.జాతీయ రహదారి పై బస్టాండ్ వద్ద వచ్చి పోయే ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రభుత్వం ఆదేశాల మేరకు చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.కార్యక్రమం లో ఉప సర్పంచ్ శివాజీ,వార్డు సభ్యులు పాల్గొన్నారు.